# నేడు కొండపర్తిలో గవర్నర్ పర్యటన...



2లో..

### గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రభాత వార్త:**
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన జిల్లాలో ఉన్న సందర్భంగా ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ గవర్నర్ దత్తత తీసుకున్న జిల్లాలోని..




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 11, మార్చి 2025 16 పేజీలు




## హామీలు అమలు చేయని
# చరిత్ర కాంగ్రెస్ ది

- ఏడాది పాటు రజితోత్సవ వేడుకలు
- 27వ తేదీన బిఆర్ ఎస్ పార్టీ భారీ సభ
- లక్షల మందితో కని విని ఎరుగని రీతిలో సభ
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు

**హన్మకొండ బ్యూరో,ప్రభాత వార్త :**
హామీలు అమలు చేయని చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి వుందని మాజీ మంత్రి హరిష్ రావు అన్నారు. సోమవారం హన్మకొండ హరిత హోటల్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ 25 వ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా రజితోత్సవ సభ ను ఘనంగా నిర్వహించేందుకు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారని తెలిపారు. తన సలహా మేరకు సభను నిర్వహించేందుకు గతంలో 15 లక్షల మంది తో మహా గర్జన నిర్వహించిన చరిత్ర బిఆర్ పార్టీ దని,ఉద్యమాల ఖిల్లా వరంగల్ లో అనేక భారీ బహిరంగ సభలు నిర్వహించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించే సభకు రెండు చోట్ల చోట్లా స్థలాలను పరిశీలించడం జరిగిందని అన్నారు.

2లో..



## మన్యం మాయగాళ్ళకు
# బిగుస్తున్న ఉచ్చు..

2 లో..

- పీడీ యాక్ట్ పెట్టాలన్న మంత్రి సీతక్క ఆదేశాలు బేఖాతార్...?
- జిల్లాలో కానరాని బ్రాండ్ మొక్కజొన్న విత్తనాల రిజిస్ట్రేషన్...
- రిజిస్ట్రేషన్ లేనప్పుడు... చర్యలకి కలెక్టర్ వెనకడుగు ఎందుకు...?
- రాజకీయ ముసుగులో "జీవర్తి మన్యం"...అక్రమ వ్యాపారం..
- ఆర్గనైజర్ల కల్లిబొల్లి మాటలకు కలెక్టర్ కాంప్రమైజ్ అవుతున్నారా...?
- ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా విత్తన ఉత్పత్తి నేరమే కదా...?
- ఆర్గనైజర్ల అరాచకం... రైతుల జీవితాలతో పరాచికం...

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త :**
గడచిన 20 రోజులుగా నకిలీ మొక్కజొన్న విత్తనాలతో పంట నష్టపోయిన రైతులు న్యాయం చేయండి మహాప్రభో అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. రాజకీయ అండతో అమాయక రైతులను నట్టేట ముంచిన "జివర్తి మన్యం" మాత్రం రంగులు మార్చే ఊసరవెల్లిలా తిరుగుతూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు.

**జివర్తి మన్యం బ్రాండ్ మొక్కజొన్న విత్తనాల రిజిస్ట్రేషన్ ఎక్కడ...**



జివర్తి మన్యం బ్రాండ్ అందజేసిన మొక్కజొన్న విత్తనాలు జన్యు మార్పిడి విత్తనాలేనని శాస్త్రవేత్తలు కూడా అనుమానిస్తున్నారు. జిల్లా స్థాయిలో వ్యవసాయ అధికారి దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రస్థాయిలో కూడా రిజిస్టర్ చేసుకోవాలి. జివర్తి బ్రాండ్ మొక్కజొన్న విత్తనాల దందాలో ఇవి ఎక్కడ కనబడడం లేదు. చట్ట వ్యతిరేకంగా మొక్కజొన్న విత్తనాలు సాగు జరుగుతుందని క్షేత్రస్థాయిలో కనబడుతున్న జివర్తి అండ్ టీం పై పీడి యాక్ట్ ,క్రిమినల్ చర్యలకు కలెక్టర్ ఎందుకు వెనకడుగు వేస్తున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు.

## పులి జాడ కోసం
# తీవ్ర అన్వేషణ..

- జిల్లాలో హడలెత్తిస్తున్న పులి సంచారం..?
- పులి పాదముద్రలను సేకరించిన అటవీ అధికారులు
- కాటారం సబ్ డివిజన్ అడవులను చుట్టేసిన పులి
- నెల రోజులుగా అడవుల్లోనే పులి సంచారం..
- తీవ్ర భయాందోళనలో జిల్లా ప్రజలు..
- అవగాహన కల్పిస్తున్న అటవీ శాఖ అధికారులు



2 లో..



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం సబ్ డివిజన్ మండలాలైన కాటారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాల్లో పులి సంచరిస్తునే ఉంది. కాటారం మండలంలోని నస్తూర్‌పల్లి, గుండ్రాత్‌పల్లి, వీరాపూర్, మల్హర్‌రావు మండలం కాపురం, మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, అన్నారం, పల్గుల, మద్దులపల్లి, రాపెల్లికోట, ఏన్కపల్లి ..

## దళిత మహిళ భూమిపై కన్నేసిన
# అధికార పార్టీ నాయకుడు

- బాధిత మహిళను భయబ్రాంతులకు గురిచేస్తున్న నాయకుడు
- ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరుతున్న
- మాజీ వార్డుమెంబర్ భూ అక్రమాల చిట్టా

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లాకేంద్రానికి చెందిన దళిత మహిళ ఆరెంపుల వీరమ్మ తన భర్త ఆరెంపుల వెంకటయ్య(లేట్)కు వారి తాతాల నుండి స్వతంత్ర్యానికి పూర్వం నుండి వారసత్వంగా వచ్చిన భూమిని మాజీ వార్డు మెంబర్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు సదరు భూమిపై కన్నేసి దళిత మహిళలను ఆ భూమిలోకి రానియకుండా భయబ్రాంతులకు



2 లో..

# మన్యం మాయగాళ్ళకు బిగుస్తున్న ఉచ్చు..

మొదటి పేజీ తరువాయి

మొక్కజొన్న విత్తనాల సాగు పర్యావరణ చట్టాలు, విత్తన చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ జిల్లాలు ఐన ములుగు జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో మొక్కజొన్న విత్తనోత్పతి సాగు అక్రమంగా జరుగుతుందని ప్రభాత వార్త వరస కథనాలతో ఈ అక్రమ గుట్టు బట్టబయలయింది. ఏజెన్సీ ప్రాంతంలో విత్తన ఉత్పత్తి చేయాలంటే జిల్లా స్థాయిలో తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆ ప్రాంతంలో 1/70 చట్టాలకులోబడి ఉండాలని, వ్యవసాయ చట్టాలు తెలుపుతున్నాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

**జివర్తి, మన్యం మాయగాళ్ళకు బిగుస్తున్న ఉచ్చు..**

"మన్యం"లో హై టెక్ మోసాలతో రైతులను నిలువునా ముంచిన జివర్తి, మన్యం మాయగాళ్ళకు ఉచ్చు బిగుస్తున్నట్టు తెలుస్తోంది. మరో హైటెక్ మాయగాడు మన్యం నకిలీ విత్తనాల లీలలతో హైటెక్ సాగు చేసిన రైతులు బావురమంటున్నారు. హైటెక్ విత్తనమంటూ మన్యంలో బహుళ మోసానికి శ్రీకారం చుట్టారు. "జివర్తి మన్యం "అహంకార జ్వాలాలతో రైతులు చివురుటాకుల వణుకుతున్నారు. సింగెంటాహైటెక్ ఆర్గనైజర్ల భారీ మోసాలతో రైతులకు అప్పుల కుప్పే మిగిలింది.

**ఆర్గనైజర్లకు రాజకీయ పార్టీలు వత్తాసు...?**

రైతుల భూముల్లో రైతులను కూలీలుగా మార్చి శ్రమ దోపిడీ చేస్తున్నారు. అక్రమ సంపాదనే ధ్యేయంగా రాజకీయ ముసుగు అవతరమెత్తి రైతుల శ్రమతో కోట్లు ఘడిస్తున్నారు. "జీవర్తిమన్యం"మాయగాళ్ల మోసాలను ప్రశ్నించే రాజకీయ పార్టీలు కరువయ్యాయి. ఈ ఇరువురు రాజకీయ ముసుగులో రైతుల శ్రమను దోచుకుంటూ భూస్వాములుగా మారారు. ఈ భూస్వాములను ప్రశించే సిద్ధాంతంతో పురుడు పోసుకున్న పార్టీలు వారిఇచ్చే మోచేతి నీళ్ళు త్రాగుతు భజన చేస్తున్నారు. రైతులకు అండగా నిలువకుండా భూర్జ్వాపార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారు. రైతుల సొమ్ము దోచుకొని ప్రతి ఏటా సుమారు 25 నుండి 30 ఎకరాల భూమి ఈ భూస్వాములు క్రయ విక్రయాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**రాజకీయ ముసుగులో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అక్రమ వ్యాపారం...**

ప్రజల సమస్యలు పట్టని ఈ "జీవర్తిమన్యం"మాయగాళ్ళు ఎలక్షన్ రాగానే ఎగేసుకొని వచ్చి మూటకట్టుక పోతారు. ఇంత జరుగుతున్న అధికార(కాంగ్రెస్)ప్రతి పక్ష (బిఆర్ఎస్) పార్టీ నాయకులు స్పందించకపోవడంతో ప్రజల్లో తీవ్ర చర్చకు తావిస్తోంది. వెంకటాపురం ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్‌బిఆర్ఎస్ పార్టీల మండల నాయకులు ఇరువురు దొందూ దొందే అంటున్నారు. ఏటా ఇదే తంతుగా మారుతూ లక్షల రూపాయలు"జివర్తిమన్యం"మాయ గాళ్ళు జేబులు నిపుకుంటున్నారు. ఈ అక్రమార్కులు రాజకీయ ముసుగు వచ్చే పంచాయితీ ఎన్నికల్లో బట్టబయలు చేస్తామని రైతులు గ్రామాల్లో చర్చలు రేకెత్తిస్తున్నాయి. ఈ అక్రమ దందా మాయగాల్ల అవినీతి చిట్టా ఒక్కో వార్త కథనాలతో పాఠకులకు అందించే ప్రయత్నం చేస్తుంది. భయాందోళనలో మొక్కజొన్న రైతులు..

**ఆర్గనైజర్ల అరాచకం... రైతుల జీవితాలతో పరాచికం...**

మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని అనువైనదిగా ఆర్గనైజర్లు భావించారు. గత మూడేళ్లుగా అమాయక రైతుల చేత మొక్కజొన్న సాగు చేపిస్తున్నారు. దిగుబడి రాక నష్టపోయి అప్పుల పాలయ్యారు. ఈ అప్పులను అడ్డుపెట్టుకొని రైతుల చేత మళ్ళీ మళ్ళీ ఆర్గనైజర్లు అదే వ్యవసాయం చేపిస్తున్నారు. వ్యవసాయం చేయమని రైతులు తిరగబడితే అప్పులు మొత్తం కట్టమని ఆర్గనైజర్లు బెదిరిస్తున్నారని రైతులు వాపోతున్నారు. నష్టపరిహారం కోసం రైతులు ధర్నాలు చేస్తే అరకొరగా వచ్చిన పంటకు డబ్బులు ఇవ్వబోమని, మీడియా వాళ్ళను అడుక్కోమని హేళన చేస్తున్నారని రైతులు ఆవేదన చెందు తున్నారు. ఈ విధంగా రైతులను బెదిరింపు చర్యలు చేస్తూ రైతులను ధర్నాలు చేయకుండా బ్లాక్ మెయిల్ విధానాలను అనుసరిస్తూ ఉండడం ఆర్గనైజర్ల అరాచకత్వానికి నిదర్శనం అని స్థానికులు భావిస్తున్నారు.

**విచారణ పైన విచారం వ్యక్తం చేస్తున్న ఆదివాసీ సంఘాలు..**

కోట్ల రూపాయల మొక్కజొన్న కుంభకోణం పైన గత పదిహేను రోజులుగా ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేస్తున్నారు. కానీ జిల్లా కలెక్టర్ విచారణ ముందుకు పోకపోవడానికి గల కారణం ఆర్గనైజర్ల పైన ఇప్పటి వరకు ఎటువంటి క్రిమినల్ చర్యలు తీసుకోక పోవడమే అని రైతులు అధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత రైతులు కాబట్టే జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి సీతక్క దీని పైన దృష్టి పెట్టడం లేదని ఆదివాసీ సంఘాలు మండిపడుతున్నాయి.

# నేడు కొండపర్తిలో గవర్నర్ పర్యటన...

మొదటి పేజీ తరువాయి

తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామమునకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుంటారని అన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పరిశుద్ధ పనులు చేపట్టాలని, అతిథి గృహంలోని గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ములుగు, తాడ్వాయి మండలంఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎం పీలు, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయని చరిత్ర కాంగ్రెస్ ది

మొదటి పేజీ తరువాయి

14 ఏళ్ల అవిశ్రాంత పోరాటాన్ని, పదేండ్ల పరిపాలనను నిదర్శనంగా రజోత్సవ సభను ఘనంగా నిర్వహించాలని అన్నారు. సామాజిక, చారిత్రక అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ఉద్యమం చేపట్టి ప్రత్యేక తెలంగాణ సాధించడం జరిగిందన్నారు. తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలకు ప్రశ్నించడమే బిఆర్ పార్టీ లక్ష్యమని, తెలంగాణ కోసం కేసీఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రారంభించిన రైతు బంధు పథకం పి. ఎం కిసాన్ గా, మిషన్ భగీరథ పథకాన్ని హార్దర్కోజల్ అని, మిషన్ కాకతీయ లాంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలతో అద్భుతమైన ప్రగతిని అందించడం జరిగిందన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, రైతులకు సాగునీరు అందించడం ద్వారా దేశంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి అని అన్నారు. ఫర్ క్యాపిటల్ యూనికంలో దేశానికి మార్గదర్శిగా నిలిచిందని, టిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను ఎన్నింటినో అమలు చేశామని అన్నారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒక్క ఉచిత బస్సు తప్ప, ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని అన్నారు. రైతులకు రుణమాఫీ కాలేదని ఇచ్చిన హామీలు అమలు చేయని చరిత్ర కాంగ్రెస్ ది అని అన్నారు. 11 వేల కోట్ల రూపాయలతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఇచ్చామని, ఇవేగాక కేసిఆర్ కిట్టు, బ్యూటిషన్ కిట్టు సంచార పశువైద్యశాలలతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టామని అన్నారు. రైతుల కోసం రైతు బంధు, భీమా, తదితరులు పథకాలతో పాటు పల్లెలో చెరువు నింపి రైతుల పంటలకు సకాలంలో పంట దిగుమతి అందించేందుకు సహకరించిందన్నారు. ప్రజలంతా కేసిఆర్ ను చూడాలని, తన మాట వినాలని కోరుకుంటున్నారని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభ జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు పని చేసేది ఎవరో, చెయ్యని వారు ఎవరో, పాలు ఏందో, నీళ్లు ఏందో, గట్టోడు ఎవరో, వట్టోడు ఎవరో ప్రజలకు తెలుసునని వారు గమనిస్తూ ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రజల గొంతుక బి ఆర్ ఎస్ పార్టీ, తెలంగాణలో ప్రసవించిన బిడ్డ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. గోదావరి, కృష్ణ జలాలను ఆంధ్రకు తీసుకు పోతుంటే అధికారంలో ఉన్న, లేకపోయినా తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినటువంటి పార్టీ బి ఆర్ ఎస్ అని, ఖమ్మం నల్లగొండ, మహబూబ్ నగర్ లో పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించింది బిఆర్ ఎస్ అని అన్నారు. రజితోత్సవ సభ కోసం చాలా మంచి ఎక్సైజ్ చేసి ఎన్నో గ్రౌండ్స్ కూడా చూడవలసిన అవసరం ఉందని అన్నారు. మేమందరం కూడా ఇంకా జాగ్రత్తగా పరిశీలించి మరొకసారి కూడా వచ్చి ఫైనల్ చేస్తామని, అసెంబ్లీ అయిపోయిన తర్వాత ఎక్కువ సమయం వరంగల్ లోనే ఉండి, మీడియాతో కూడా ఇంకా డీటెయిల్స్ లో మాట్లాడుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నా పొడవు గురించి మాట్లాడారని, పొడవుగా ఉండడం నాకు దేవుడిచ్చిన వరమని, నేను వారి లాగా విమర్శించవచ్చు కానీ విలువలతో కూడిన రాజకీయ నాయకునిగా ఉన్నానని అన్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం సబబు కాదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలే నరేందర్ రెడ్డి ఓటమికి కారణమయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అమ్ముడుపోయే చరిత్ర నీకు ఉంది అని, పాలన మీద దృష్టి పెట్టాలని, మొన్నటి ఎన్నికల్లో బడే బాయికి చోటే బాయ్ ఇచ్చిన గిఫ్ట్ గా అభివర్ణించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతి పక్ష నేత మధుసూదన్ చారి, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ చీఫ్ వీప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్, శంకర్ నాయక్ లతో పాటు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేటర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## దళిత మహిళ భూమిపై కన్నేసిన

# అధికార పార్టీ నాయకుడు

మొదటి పేజీ తరువాయి

గురిచేస్తున్నాడని దళిత మహిళ ఆరెంపుల వీరమ్మ ఆవేదన వ్యక్తం చేస్తుంది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్‌లోని డబుల్‌బెడ్‌రూం సమీపంలో ఉన్న సర్వే నెంబర్లు 287/30లో 30గుంటలు, 287/156లో 5గుంటల భూమి ఉండగా 2020లో వీరమ్మ భర్త వెంకటయ్య చనిపోవడంతో ఇదే అదునుగా భావించిన సదరు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గతంలో బిఆర్ఎస్ నాయకుడు అట్టి భూమిలో 287/156లో ఉన్న 5గుంటల భూమిని కబ్జాచేయగా ఇదేంటని అడిగిన దళిత మహిళపై బెదిరింపులకు పాల్పడుతూ ఇట్టి విషయం బయటకి వెళ్లినా, పోలీసులకు పిర్యాదు చేసినా నిన్ను, నీ ముగ్గురు కుమార్తెలను చంపడానికి కూడా వెనుకాడనని భయాబ్రాంతులకు గురిచేశాడని అన్నారు. దీంతో ఏం చేయాలో తెలియక బిక్కుబిక్కుమంటూ బ్రతుకున్నామని తీవ్ర ఆవేదనతో జీవిస్తున్నామన్నారు. ఇది ఇలా ఉంటే సదరు మాజీ వార్డు మెంబర్ గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే పార్టీ కండువా కప్పుకొని తాను ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తూ కనిపించిన భూములను కబ్జాచేసుకుంటూ వస్తున్నాడు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మళ్లీ కండువా మార్చి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని మళ్లి



యదెచ్చగా భూదందాలకు పాల్పడుతున్నాడు. అయితే ఆరెంపుల వీరమ్మ భర్త వెంకటయ్య ఉన్నసమయంలో గుమ్ముడూరులో మిగిలిన కొద్దిపాటి భూమిలో కొన్నేళ్ల నుండి వ్యవసాయ సేద్యం చేస్తూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో వీరమ్మ భర్త చనిపోవడంతో వీరమ్మ యదావిదిగా సేద్యం చేస్తూ వచ్చింది. గత నెల ఫిబ్రవరిలో తన భూమిలో పంట సాగుచేయడానికి వెళ్లిన క్రమంలో ట్రాక్టర్‌తో దున్నించే సమయంలో సదరు నాయకుడు వచ్చి దున్నే ట్రాక్టర్‌ను ఆపివేయించి వెళ్లిపొమ్మని ఈ భూమి నాదని, గతంలో చెప్పిన మాటలు గుర్తులేవా అని భూమిపైకి వస్తే ఏం చేస్తానో తెలియదా అని బెదిరంపులకు పాల్పడ్డాడని ఆరోపించారు. గతంలో భూకబ్జా చేసినప్పుడే ఏం చేయలేకపోయిందని తిరిగి ఆమెకు గుమ్ముడూరులో ఉండబడిన 287/30 సర్వే నెంబర్‌లో ఉన్న 30గుంటల భూమిని ఆక్రమించడానికి ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ నాయకుడు, భూ బకాసురుడి నుండి నాకు, నా పిల్లలకు ప్రాణహాని ఉందని ఆమె వాపోయారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరారు.

**-తహశీల్దారు వివరణ:**

మహబూబాబాద్ తహశీల్దారు భగవాన్‌రెడ్డి వివరణ ప్రకారం భూ రికార్డుల్లో ఆర్ఓఆర్ పట్టాపాస్‌బుక్ కలిగి ఉన్నవారికి అట్టి భూమి చెందుతుందని తెలిపారు.

# పులి జాడ కోసం తీవ్ర అన్వేషణ..

మొదటి పేజీ తరువాయి

తదితర సమీప అడవుల్లో పులి సంచరిస్తుందని, పులి పాదముద్రలను సైతం సంబంధిత అటవీ శాఖ యంత్రాంగం అప్రమత్తమై సేకరిస్తుంది. దీంతో సమీప గ్రామాల ప్రజలు పులి సంచారంతో భయాందోళనకు గురవుతున్నారు. సుమారు నెల రోజుల వ్యవధి నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం సబ్ డివిజన్ పరిధిలో గల అటవీ గ్రామాల్లో పులి సంచారంకు సంబంధించిన పాదముద్రలను అటవీ అధికారులు సేకరించారు. దీంతో అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తమై పులికి ఎవరూ కూడా ప్రాణహాని చేపట్టకుండా ఉండేందుకు అడవులల్లో కెమెరాలను ఏర్పాటు చేసి పులి జాడకోసం అన్వేషిస్తున్నారు. పులి జాడ కోసం అటవీ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తమవుతున్న కానీ దాని ఆచూకిని మాత్రం కనిపెట్టలేక పోతున్నారు. పులి మాత్రం తన మార్గంను ఎప్పటికప్పుడూ మార్చేసుకుంటూ అటవీ శాఖ అధికారులను మాత్రం ముప్పు తిప్పలు పెడుతుందనే చెప్పుకోవచ్చు. ఆవాసం కోసమే హద్దులను పులి ఏర్పాటు చేసుకుంటుందా అనేది కొంతమంది చర్చించుకుంటున్నారు. పులి జాడ కోసం అన్వేషిస్తున్న అటవీ అధికారులకు మాత్రం దాని ఆచూకీ మాత్రం సవాల్‌గా మారిందనే చెప్పుకోవచ్చు. పులి సంచరించిన ప్రాంతాల్లోనే తిరిగి మరలా తిరుగుతూ అటవీ శాఖ అధికారులను మాత్రం హైరానా చేస్తుంది. ఇప్పటికే పులి సంచరిస్తున్న నేపథ్యంలో అడవుల్లో పశువుల కాపరులు, రైతులు, జంతు ప్రేమికులు గానీ ఎవరూ కూడా తిరుగొద్దని అవగాహన కల్పిస్తున్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో గల అడవులు దట్టమైనవిగా ఉండడంతో పాటు గోదావరి పరివాహక ప్రాంతంగా అణువుగా ఉంది. అంతేగాకుండా ఈప్రాంత అడవుల్లో వాగులు, వంకలు ఉండడంతో పాటు అటవీ జంతువులైన కొండగొర్రెలు, దుప్పులు, అడవిపందులు, మేకంలు, అడవి బర్రెలతో పాటు ఇతరత్రా అటవీ జంతువులు ఎక్కువగా నివసిస్తూ ఉంటాయి. కాగా పులికి అనుకూలంగా వాతావరణంతో పాటుగా అది తినాల్సిన ఆహారానికి సంబంధించిన జంతువులు కూడా ఉండడంతో తన ఆవాసానికి ఈప్రాంతంలో అటుఇటుగా తిరుగుతూనే ఉందనే అనుమానాలు లేకపోలేదు. ఇప్పటికే కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో కొన్ని పశువులను పులి దాడి చేసి తిందనే 'వార్తలు' కొనసాగాయి. ఇప్పటికే కాటారం అటవీ ప్రాంతంలో ప్రవేశించిన పులి తిరిగి శనివారం పల్గుల అటవీ ప్రాంతంలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి మహదేవపూర్ మండలంలోని ఏన్కపల్లి, రాపెల్లికోట అడవుల్లో మకాం వేసి తిరిగి యదావిధిగా కాటారం అడవుల్లోకి చేరినట్లు అటవీ అధికారులు తెలుపుతున్నారు. తిరిగి గోదావరి తీరం వైపున కొద్దిదూరం వెళ్లి అవతలి తీరం మంచిర్యాల జిల్లా భీమారం, నెన్నెల మండలంలోని అడవుల్లో ఆడపులి సంచరిస్తుండగా ఈప్రాంతంలోని మగపులి గోదావరి దాటే ప్రయత్నంలో విఫలం అవుతుందేమోనని అనేక సందేహాలు ఉన్నాయి. తాజాగా మహదేవపూర్ మండలంలోని అన్నారం అడవుల్లో పులి సంచారం ఉందని వార్తలు వినవచ్చాయి. ఇది ఇలా ఉండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోరికొత్తపల్లిలో పులి సంచరిస్తుందనే 'వార్త' సోషల్ మీడియాలో వీడియో ఇటీవలి చక్కర్లు కొట్టడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్పందించిన అటవీ శాఖ అధికారులు అక్కడకు చేరుకొని దాని పాదముద్రలను సేకరించారు. దీంతో అది పులికాదని అడవి జంగపిల్లి అని తేల్చేసి చెప్పారు. అడవి జంగపల్లిని వీడియోలో జూమ్ పెట్టి తీయడం మూలంగా పులిలాగా అనిపించిందని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఏది ఏమైనా నెల రోజుల పాటుగా జిల్లాలోని కాటారం సబ్ డివిజన్ ప్రాంతంలో పులి సంచారంతో జిల్లా ప్రజలు ఏక్షణాన ఏం జరుగుతుందోనని, అటవీ శాఖ అధికారులు అవగాహన కల్పించినా కానీ భయం గుప్పిట్లో నివసిస్తున్నారు.



# అభివృద్ధి పథంలో మహిళ రైతు ఉత్పత్తిదారుల సంఘం

*ఖానాపురం, మార్చి 10, ప్రభాతవార్త*

అభివృద్ధి పథంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కొనసాగుతున్నాయని మహిళా రైతు సంఘం అధ్యక్షురాలు కొలగాని స్వాతి అన్నారు. మండలంలోని రాగంపేట ఖానాపుర్ పెద్దమ్మగడ్డ గ్రామాలలోని ఉత్సాహవంతులైనటువంటి మహిళా రైతులుఐక్యమత్యంగా వ్యవసాయం, వ్యవసాయ యాత్ర రంగాలలో వ్యవసాయం, వ్యవసాయ యాత్ర రంగాలలో శాస్త్ర సాంకేతిక పద్ధతులను ఉపయోగించుకొని అభివృద్ధి పథంలో నడువాలని కొంత మంది మహిళా రైతులు ముందు నడిచి ఒక సంఘంగా ఏర్పడి వారిలో ఉండేటువంటి ఒక పట్టుదలను, సృజనాత్మకతను గమనించి నాబార్డు 2019లో రాగంపేట రైతు ఉత్పత్తిదారుల సంఘంగా ఏర్పాటు చేసిందని అట్టి కార్యక్రమమును అందిపుచ్చుకున్నటువంటి మహిళా రైతులు 500 మంది మహిళా సభ్యత్వంలో 2020లో రైతు అవసరాల కోసం విత్తనాలు ఎరువులు, పురుగుమందులు, పనిముట్టు అందించడం కోసం ఇన్పుట్ షాపును ఏర్పాటు చేసుకున్నారు. దానితో పాటు మహిళా



రైతులు వారి యొక్క వ్యాపారంను, సర్వీస్‌ని విస్తృత పరచడం కోసం 2023 నుండి ప్రధాన వ్యవసాయ యాంత్రమైనటువంటి ట్రాక్టర్ బ్యాటరీని కొనుగోలు చేసి రైతులకి సర్వీస్‌ని అందించడం జరుగుతుందని సంఘంలో కొంత మంది మహిళా రైతులకు కుట్టు శిక్షణ అవగాహన కల్పించినటువంటి వారిని గుర్తించి వారికి నాబార్డు సహకారంతో 20 రోజుల పాటు సారి పెట్టి కోట్ స్టిచ్చింగ్ పైన కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని అందించడం జరుగుతుందని ఈ శిక్షణ కోసం నాబార్డు 10 కుట్టు మిషన్స్‌ని అందించడం జరిగిందన్నారు. అనంతరం ఆ మహిళలకి మండల సమైక్య సహకారంతో మహిళలకు ఇంటర్నల్ లింకేజి ద్వారా కుట్టు మిషన్ కొనుగోలు చేసుకోవడం జరిగిందని, వారు తయారు చేసినటువంటి సారి పెట్టికోట్స్ వ్యాపారం చేసుకొనుటకు నాబార్డు గ్రామ దుకాణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళ రైతు ఉత్పత్తి దారుల సంఘం పుసుపు పండించే రైతుల కోసం స్పైసెస్ బోర్డు సహకారంతో 90 శాతం సబ్సిడీ ద్వారా పసుపు ఉడికించే యంత్రాన్ని తీసుకురావడం జరిగింది పైన తెలిపిన కార్యక్రమాలన్నింటిని మహిళా రైతుల అభివృద్ధి కోసం నాబార్డు ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లా డిడిఎమ్స్ శ్రీరవితంగ, ఎల్ చంద్రశేఖర్, సహకరించినందుకు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా రైతు సంఘం అధ్యక్షురాలు కొలగాని స్వాతి కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్స్ మందలపు పార్వతి, డి.జ్యోతి, రమాదేవి, కవిత, దాసరి శ్రీలత, ఎడ్ల రమ, ఎ.జ్యోతి జయమ్మ, సీఈవో అడప శిరీష తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల శకం మొదలైందనడానికి ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక కావడమే నిదర్శనం

*నల్లబెల్లి, మార్చి 10, ప్రభాతవార్త*



బహుజనుల శకం మొదలైందనడానికి ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక కావడమే నిదర్శనమని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. దశాబ్దాల తరబడి బీసీలు తమ వాటా తమకు కావాలని పోరాడుతున్న క్రమంలో రాష్ట్రంలో బీసీ వాటా తమకు కావాలని పోరాడుతున్న క్రమంలో రాష్ట్రంలో బీసీ కులదరణ చేపట్టి 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యలో ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాభోయే అసెంబ్లీలో చట్టం చేసి ఆచట్టాన్ని ఆమోదించడం కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపించడానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో వచ్చినటువంటి ఎమ్మెల్సీ స్థానాల ఖాళీలలో ఎమ్మెల్సీ అభ్యర్థులను నిర్ణయించే క్రమంలో ప్రధానంగా దళితులకు బీసీలకు మద్దతుగా పోరాడుతున్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లికంటి సత్యంకి ఎమ్మెల్సీ సీటును కేటాయించడం దళిత బీసీ హక్కులకు మద్దతుగా వెన్నంటి ఉంటుందని అనేదానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పరికి కోర్నెల్, నాగలి ప్రకాష్, తంగెళ్ల వేణు, కోయల సుభాష్, భూష కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం

**-ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**

*నల్లబెల్లి, మార్చి 10, ప్రభాతవార్త*



సంక్షేమ పథకాల అమలు రాజకీయాలకు అతీతంగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముచ్చింపుల గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే మాధవరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాజకీయాలకు అతీతంగా నేరుగా అర్హులకు అందజేయడాన్ని గుర్తించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భలపరుస్తూ పార్టీలో భారిగా చేరుతున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని ఆయన హామి ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ నూనె సంతోష్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ పాలకుర్తి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రదాన కార్యదర్శి పులి అనిల్‌లతో పాటు సుమారు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంగోతు పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈహెచ్ఎస్,ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

*నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలోని సంగీత పిల్లల హాస్పటల్ మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆరోగ్యశ్రీ,ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్,హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలు,సేవలు సోమవారం నర్సంపేట ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ వీఎం జయుడు ప్రారంభించారు.అనంతరం డాక్టర్ జయుడు మాట్లాడుతూ నర్సంపేటకు మొట్టమొదటి సారిగా పిల్లల కోసం ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు.నియోజకవర్గ పరిధిలో ఆరు మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సంగీత పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎడ్ల రమేష్ మాట్లాడుతూ నియోనాటల్ ఇన్సెంటివ్ కేర్,పస్కలకు ట్రీట్మెంట్,నెలలు నిండని,బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు ట్రీట్మెంట్ వ్యాధులు పీడియాట్రిక్ ఇన్సెంటివ్ కేర్ ఆపరేషన్ థియేటర్స్ మొదలగు సదుపాయాలు ఆరోగ్య శ్రీ ద్వారా చూడబడునని తెలిపారు.ఈ సేవలను ప్రభుత్వ ఉద్యోగులు,ఈఎస్ఐ కార్మికులు, తెల్లరేషన్ కార్డు కలిగిన పేదలు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ సివిల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, ఐఎంఎ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు రాజేంద్రప్రసాద్ రెడ్డి, డాక్టర్ జాన్సన్, వైద్యులు సంపత్, శశిధర్ రెడ్డి, వనజ పాల్గొన్నారు.



## అనాధ పిల్లలను ఆశీర్వదించిన ఐసిడిఎస్ సిడిపివో

*నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త*



ఐసీడీఎస్ నర్సంపేట ప్రాజెక్టు సీడీపీవో మధురిమ అనాధ పిల్లల పెళ్లి కూతురి వేడుకలో పాల్గొని ఆశీస్సులు తెలిపారు. తల్లి దండ్రి లేని పిల్లలు నర్సంపేటలోని సంజీవని అనాధాశ్రమంలో ఒకటవ తరగతి నుండి ఆశ్రయం పొంది నర్సంపేట మండలం బొజ్జనాయక్‌తండా నుండి రోజా చెన్నారావుపేట ఉప్పరపల్లికి చెందిన నాగరాణిల వివాహ ఆశ్రయ నిర్వాహకులు డా.మోహన్‌రావు చేతుల మీదుగా జరిపించడంలో భాగంగా సోమవారం పెళ్లి కూతురు వేడుకలు ఘనంగా నిర్వహించారు. 12వ తేదిన వీరి పెళ్లి వేడుకలు సిటిజన్ క్లబ్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవని ఆశ్రమ నిర్వాహకులు మోహన్‌రావు దంపతులు, అంగన్‌వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, సూపర్‌వైజర్స్ రాధ, మాధవి, కస్తూరిబాయి మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణ, కోశాధికారి గుడిపూడి అరుణ, కార్యవర్గ సభ్యులు జయప్రద, సరళ, అన్నపూర్ణ, విజయలక్ష్మి, ఉష ఉదయ్‌సింగ్, ఉమాదేవి, శ్యామల, తేజమ్మ, శిరీష, కళావతి, కవిత, సభ్యులు సంకినేని జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త*



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణి చేశారు. డివిజన్‌లోని ఆరు మండలాలకు చెందిన 269మంది లబ్ధిదారులకు రూ.2కోట్ల69లక్షల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతుందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, స్థానిక తహసీల్దార్ రాజేష్, సొసైటి చైర్మన్ బొమ్మల రమణారెడ్డి, పలు మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తాం

*దుగ్గొండి, మార్చి 10, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం



రవాణా సౌకర్యం, మందులు, పారితోషకం అందిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రజలకు సిబ్బంది సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేసవిలో ప్రజలు వెళ్లే ముందు తలకు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. ఎండలో వెళ్లి ఇంటికి రాగానే చల్లటి పానియాలు త్రాగవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టి స్వప్న ఏఎన్ఎంలు సరస్వతి, సునిత, రజిత, కోమల, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ ఆశా కార్యకర్తలు సరళ, సునిత, రజిత తదితరులు పాల్గొన్నారు.




## భూపాలపల్లి రోడ్డు నిర్మాణం కాంగ్రెస్ బాధ్యత

**తాడిచర్ల సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య**

*మల్హార్ రావు, మార్చి 10, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల నుండి కిషన్ రావు పల్లె మీదుగా భూపాలపల్లి రోడ్డు నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అని, దాన్ని కేవలం మంత్రి శ్రీధర్ బాబు హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే నెరవేరుస్తుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడిచర్ల చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు హయాంలోనే అది సాధ్యమవుతుందని అటవీ శాఖ నుండి ఎదురవుతున్న కొన్ని ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని రోడ్డు నిర్మాణం ఆలస్యం అవుతుందని ఎప్పటికైనా ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చి తీరుతామని ఆయన అన్నారు. మంత్రి శ్రీధర్ బాబుకు నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని ఉంటుందని కొంతమంది తెలిసి తెలియని మిడిమిడి జ్ఞానంతో అవగాహన లేకుండా ఒక ప్రాంతం అభివృద్ధి కోసం భూపాలపల్లి రోడ్డు ఆపారు అని విమర్శించడం వారి రాజకీయ అవగాహనకు నిదర్శనం అన్నారు. అలా మాట్లాడే వారికి కోట్ల రూపాయలతో కొయ్యూరు నుండి రుద్రారం వరకు నిర్మిస్తున్న భారీ రహదారి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఒకే నియోజకవర్గంలో ప్రజల మధ్యలో విభేదాలు సృష్టించే చిల్లర రాజకీయాలు మానుకోవాలని చైర్మన్ హితవు పలికారు. నిన్నటికి నిన్న మండలానికి భారీగా నిధులు కేటాయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు కాటారం రైతు వేదికలో రైతు నేస్తం

*కాటారం, మార్చి 10, ప్రభాతవార్త*

నేడు కాటారం రైతు వేదికలో రైతు నేస్తం(వీడియో కాన్ఫరెన్స్)ఉదయం 10గంటలకు ఉంటుందని వ్యవసాయ అధికారులు సోమవారం ప్రకటనలో తెలిపారు. వేసవి పంటలలో యాజమాన్య పద్దతులు అనే అంశం పై కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున సంబంధిత రైతులు సకాలంలో హాజరు కావాలని వ్యవసాయ అధికారులు కోరారు.

## నియామకాలను నిలిపివేయాలి

**నిరసన దీక్షలు నేటి నుండి ప్రారంభం**

*మహాదేవపూర్, మార్చి 10, ప్రభాతవార్త*

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన దీక్షలను నేటి నుండి చేయడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అసెంబ్లీ సాక్షి గా వర్గీకరణ చేసి తీరుతామని నిండు అసెంబ్లీలో మాట ఇచ్చి తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. తక్షణమే వర్గీకరణ చేపట్టి దాక గ్రూప్ 1, గ్రూప్ 2 తదితర పోస్టులు భర్తీ చేయొద్దని డిమాండ్ చేశారు. అలా చేస్తే మాదిగలకు తీవ్రమైన అన్యాయం చేసినట్టేనని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు.

## మహాదేవపూర్ లో నేడు రైతు నేస్తం

*మహాదేవపూర్, మార్చి 10, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలకేంద్రంలోని రైతువేదికలో నేడు రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మహాదేవపూర్ మండల వ్యవసాయ అధికారులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున మహాదేవపూర్ మండలంలోని రైతులు ఉదయం 10గంటలకు సమయనుకూలంగా హాజరై నూతన వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై వివరించే వాటిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షి ంచగలరని కోరుతున్నట్లు ప్రకటించారు.

# ఓసి త్రీ ప్రభావిత గ్రామం పరుశురాంపల్లికి న్యాయం చేయాలి

**బ్లాస్టింగ్,కాలుష్యంతో అనేక ఇబ్బందులు పడుతున్నాం**

**గ్రామంలో తాగునీటికి కష్టాలు**

**ఓసీ 3 ప్రధాన రహదారిపై భూ నిర్వాసితుల ధర్నా**

**భారీగా నిలిచిపోయిన బొగ్గు లారీలు**

**సంఘటన స్థలానికి చేరుకున్న సింగరేణి అధికారులు,**

**పోలీసులు జిఎం నచ్చచెప్పడంతో ధర్నాను విరమించిన గ్రామస్తులు**

*గణపురం మార్చి 10 ప్రభాతవార్త*

సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రభావిత గ్రామమైన పరుశురాంపల్లికి సింగరేణి న్యాయం చేయాలని పరశురాంపల్లి గ్రామస్తులు సోమవారం ఓసి త్రీ ప్రధాన రహదారిపై సోమవారం ధర్నా నిర్వహించారు. గ్రామస్తులు అందరూ ఏకమై ప్రధాన రహదారి పై టెంట్ వేసి నిర్వాసితులు సుమారు 5 గంటల పాటు ధర్నా చేశారు. ఓపెన్ కాస్ట్ లో గ్రామంలోని రైతులకు సంబంధించిన 90 శాతం వ్యవసాయ భూములు కోల్పోయి ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలకు కూడా ఉపాధి కల్పించడంలో సింగరేణి సంస్థ పూర్తిగా విఫలమైందన్నారు. వ్యవసాయ భూములు



సింగరేణికి అందజేసిన అనంతరం, ఇండ్లు మాత్రమే మిగిలాయని ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు కూలీలకు వెలుతూ జీవనం కొనసాగిస్తు న్నామని తెలిపారు. గ్రామంలో వాహనాల రద్దీ, దుమ్ము కాలుష్యం, బ్లాస్టింగ్ వైబ్రేషన్ తో ఎంతోమంది అనారోగ్య పాలవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని నిర్వాసితులు తెలిపారు.. గ్రామంలో త్రాగునీటి బోర్లు ఎత్తిపోయి తాగునీటికి కుడా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఓసి 3 కి రహదారి నుండి నిత్యం వందలాది భారీ వాహనాల దుమ్ము దూలితో కాస్త వున్న పంటలు కూడా చేతికి రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పించాలి : పరుశు రాంపల్లి నిర్వాసితులు పరశురాంపల్లి గ్రామానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. 2012లో భూములు తీసుకుని సంవత్సరాలు గడుస్తున్నా తమ గ్రామాన్ని ఆర్ఆర్అండ్ ప్యాకేజీ కల్పించడం లేదని, ఎన్నిసార్లు సింగరేణి అధికారులకు, జిల్లా కలెక్టర్ కు తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వ్యవసాయ భూములు తీసుకునే ముందు గ్రామాన్ని తీసుకుని పునరావాసం కల్పిస్తామని అప్పటి సింగరేణి అధికారులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు పట్టిం చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద తరలించే వరకు తగ్గేదే లేదని ధర్నాకు దిగారు. సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. సింగరేణి సీఎండీ దృష్టికి తీసుకెళ్తా: జిఎం రాజేశ్వర్ రెడ్డిపరశురాంపల్లి గ్రామస్తుల సమస్యలను గ్రామస్తులు లిఖితపూర్వకంగా రాసి ఇస్తే తమ సమస్యలను సింగరేణి సిఎండి బలరాం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి గ్రామస్తులకు



తెలిపారు. సింగరేణి జీఎం తమ సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు.

## ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరం: ఎమ్మెల్యే దొంతి

*దుగ్గొండి, మార్చి 10, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాల ఇండ్ల నిర్మాణం మంద రమేష్ ఇంటి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు అందేవిధంగా చేస్తామన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందేలా కృషి చేస్తామన్నారు. ఇందిరమ్మ ప్రతి లబ్ధిదారునికి గృహ నిర్మాణానికి గాను రూ.5లక్షలు ప్రభుత్వం మంజూరి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీణ వర్గాల కోసం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. ప్రతి ఒక లబ్ధిదారునికి విడుతల వారిగా ఇండ్లు మంజూరి అవుతాయని ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరు అధైర్య పడకుండా దరఖాస్తు చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నాయకులు కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, పార్మతమ్మ, రామారావు, సౌదారపు బాలయ్య, ఆవుల నర్సింహారెడ్డి, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, దంజ్యానాయక్, కొత్తకొండ రవివర్మ, ద్యాగం శివాజీ, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిలో చేరిన పలువురు నాయకులు కార్యకర్తలు

*చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త*



మండలంలోని అక్కల్‌చెడ హర్యనాయక్ తండాలో పలువురు నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ యువనాయకులు లావుడ్య రాజు, లవుడియా శివ, బదవత్ సంతోష్, భూక్యా నవీన్, మూడు వెంకన్న, బాదవత్ గణేష్, బాదవత్ వెంకన్న, సంకెళ్ల ఉపాలయ్య, కోరే మల్లయ్య, సంతోష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి సమక్షంలో సోమవారం బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పాలా చూసుకుంటానని, రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో భారతీయ జనతా పార్టీ కైవసం చేసు కుంటుందని అన్నారు. కార్యకర్తలు ఐక్యతను చాటుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ధమేరొప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మురహరీ విజయ్, కాటి హరీష్, కీసరి సాంబరాజు, పడిదమ్ హరికృష్ణ, కారెడ్ల గణేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు సన్మానం

*కురవి,మార్చి10,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకల పాఠశాలల ఏర్పాటులో భాగంగా 55స్కూల్స్‌కి 11వేల కోట్ల బడ్జెట్ విడుదల చేయడం పట్ల సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన పాఠశాల డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండలంలో మొదటి విడుతలోనే ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేయడంతో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. వారి వెంట సిపిఐ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ఆర్టీసీలో ప్రయాణం..ప్రాణసంకటమే..!!!

**కిటకిటలాడుతున్న ప్రయాణికులు.. !!**

**తప్పని ఇబ్బందులు!! టికెట్ పెట్టి నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేద!!**

**పట్టణాలకే నడుస్తున్న అధిక బస్సులు!!**

**అన్ని రూట్లలో బస్సుల సంఖ్య పెంచాలని ప్రయాణికుల డిమాండ్**

*(పరకాల ప్రభాతవార్త )*

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహాలక్షి శ్రీ పథకం అమలు చేయడంతో మహిళలు బస్సు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయడం వల్ల ప్రతి రోజు చాలా బస్సులు కిటకిటలాడే ప్రయాణికులతో నడుస్తున్నాయి. ఒక్కొక్కసారి ఒక్కొక్క బస్సుల్లో కాలు పెట్టలేని స్థలంలో కూడా ప్రయాణికులు కిలో మీటర్ల కొలది ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. బస్సులలో అధికంగా ప్రజలు ప్రయాణం చేస్తున్న ఆర్టీసీ అధికారులు మాత్రం బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ప్రయాణం చేసే ప్రజలు నరకయాతన పడుతున్నారు. పరకాల ఆర్టీసీ డిపో అధికారులు బస్సులను అధిక శాతం పట్టణాలకే నడిపించడంతో గ్రామాల ప్రజలు ప్రయాణం చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. చాలా గ్రామాల మహిళలకు మహాలక్షి శ్రీ పథకం వర్తించడం లేదని మహిళలు పేర్కొంటున్నారు. రోడ్డు సౌకర్యం ఉన్న నడవని ఆర్టీసీ బస్సులు రోడ్డు సౌకర్యం ఉన్న ప్రతి గ్రామానికి ఆర్టీసీ సేవలు అందిస్తామని రోడ్డు రవాణా శాఖ ఆర్టీసీ అధికారులు చెబుతున్న ప్రకటనకే పరిమితం అవుతుందని చాలా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో ఆర్టీసీ అధికారులు ఈ గ్రామాలకు రోడ్డు ఉన్నాయని సర్వేలు చేసి బస్సులు నడిపేవారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహాలక్షి శ్రీ పథకంతో అధిక శాతం ప్రజలు పట్టణ ప్రాంతాలకు ప్రయాణం చేయడంతో ఆర్టీసీ అధికారులు ఆదాయాన్ని పెంచాలనే ఉద్దేశంతో అధిక బస్సులను పట్టణాలకు నడిపిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఆర్టీసీ అధికారులు ప్రతి మండలంలో ఏ గ్రామాలకు బిటి రోడ్డు ఉన్నాయి వాటిపై సర్వేలు చేయకుండా బస్సులను నడపక పోవడంతో చాలా గ్రామాల ప్రజలు ప్రైవేటు వాహనాలే దిక్కు అవుతున్నాయని పేర్కొంటున్నారు. ప్రైవేటు వాహనాలకు అధిక ఛార్జీ ఇస్తూ ఆటోలలో ప్రయాణం చేస్తున్నామని ప్రజలు పేర్కొంటున్నారు. మహాలక్షీ శ్రీ పథకం వచ్చిన తర్వాత జీపులు కనుమరుగు అయ్యాయి. మండల కేంద్రా లకు గతంలో ఆటోలు, జీపులు అధిక శాతం నడిచేవి. మహాలక్షి శ్రీ పథకంతో మహిళలకు ఉచిత ప్రయాణం చేయడం వల్ల పట్టణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులలో ఇబ్బందులు పడిన కానీ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయడం వల్ల చాలా బస్సులు ఒక్కొక్కసారి కిక్కిరిసిపోతున్నాయి. బస్సుల్లో సీట్ల కోసం గొడవలు మహాలక్షి శ్రీ పథకం వచ్చిన తర్వాత మహిళలకు ఉచితంగా ప్రయాణం ఉండడంతో ప్రతి బస్ స్టేషన్ లో బస్సుల కోసం పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఎదురుచూస్తూ బస్సులు రాగానే సీట్ల కోసం తంటాలు పడుతున్నారు. ఒక్కొక్కసారి సీట్ల విషయంలో బస్సులో మహిళలు గొడవలు చేస్తున్నారు. అధిక బస్సులను నడిపించాలి పరకాల ఆర్టీసీ డిపో పరిధిలోని మండలాల ప్రధాన గ్రామాలకు రోడ్లు ఉన్న ఆర్టీసీ అధికారులు బస్సులు నడపకపోవడంతో రోడ్డు సౌకర్యం గల గ్రామాల మహిళలు మహాలక్షి శ్రీ పథకానికి నోచుకోకుండా పోతున్నారు. ఆర్టీసీ అధికారులు ఎక్కువ శాతం ప్రయాణం చేసే ప్రాంతాలకు అధిక బస్సులు నడిపించాలని ప్రజలు కోరుతున్నారు. తక్కువ బస్సులు నడపడం వల్ల బస్సుల్లో సీట్లు దొరకక బస్సులలో నిలబడి కాళ్లు పెట్టని స్థలంలో సైతం అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులు కిలోమీటర్ల కొలది నానా ఇబ్బందులు పడుతూ నరకయాతన పడుతూ ప్రయాణం చేస్తున్నారు. టిక్కెట్ కి డబ్బులు పెట్టి నిల్చొని వెళ్తున్నాం మహాలక్షి శ్రీ పథకంతో మహిళలకు ఉచితంగా ప్రయాణం సౌకర్యం ప్రభుత్వం కల్పించడంతో మహిళలు అధిక శాతం ప్రయాణం చేయడం వల్ల పురుషులు టికెట్ పెట్టిన ఒకసారి సీట్లు దొరకక కిలోమీటర్ల కొలది బస్సులో నిల్చొని ప్రయాణం చేయాల్సి వస్తుందని చాలామంది ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు పెట్టి కూడా సీట్లు దొరకక బస్సులలో ఇబ్బందులు పడుతూ నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుందని చాలామంది ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాలక్షి శ్రీ పథకం మహిళలకు ప్రత్యేకంగా బస్సులు నడపాలని లేక అధిక బస్సులు నడపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ పథకం ఏమో కానీ ఇబ్బందులు తప్పడం లేదని చాలామంది పురుషులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాలక్షి శ్రీ పథకంతో మహిళల్లో హర్షం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం మహాలక్షీ శ్రీ పథకం వల్ల ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేయడానికి వెసులుబాటు కల్పించడంతో మహిళలు చాలామంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. బస్సులలో సీట్లు దొరకకుండా ప్రభుత్వం ఉచితంగా బస్సుల్లో ప్రయాణం కల్పించడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తుండగా పురుషులు మాత్రం ఈ పథకం వల్ల డబ్బులు పెట్టి బస్సులో టిక్కట్టుకొని చాలా సందర్భాల్లో నిలబడి పోవాల్సి వస్తుందని చాలామంది ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఇబ్బందులను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. లేకుంటే ఇలాగే నిత్యం ఇబ్బందులు పడక తప్పదని ప్రజలు పేర్కొంటున్నారు.ఆర్టీసీకి ఆదాయం పెరుగుతున్న పెంచని బస్సులు ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కోసం మహాలక్షి శ్రీ పథకం అమలు చేయడం వల్ల ఆర్టీసీకి అధికాదాయం వస్తున్న ఆర్టీసీ అధికారులు మాత్రం బస్సుల సంఖ్య పెంచడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఆర్టీసీ అధికారులు బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.






# రైతుల సమస్యలు పరిష్కరించాలి

**రైతు సంఘం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక**

*ఐనవోలు, ప్రభాతవార్త*

రైతుల సమస్యలు పరిష్కరించా లని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు. సో మవారం మండల కేంద్రం లో హను మాన్ ఆలయం వద్ద ఆ సంఘం మండల కమిటీ సమా వేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ము ఖ్య అతిథిగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతుల ను ఐక్యం చేసి తమ సమస్యల పరి ష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యలపై అ ధ్యయనం చేసి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపడు తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో రైతులకు అనేక వాగ్దా నాలు చేసి అధికారంలోకి వచ్చా పట్టించుకోవడం లేదని మండిడ్డారు. ఇప్పటికే రైతులు రుణమాఫీ రైతు భరోసా ఇలాంటి సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభు త్వం విఫలమైందన్నారు. అనంత రం ఆ సంఘం మండల నూతన కమిటీని 15 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మడిగే నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కొంకాల నారా యణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొంకటి శంకర్ రెడ్డి, చిరంజీవి భాస్కర్, గుండె కారి మహేందర్ బాబురావు, దీ కొండ ఉప్పలయ్య, చిన్న మహేందర్ కొమురయ్య, యాకయ్య, లెంకల నరసయ్యలను ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి చుక్కయ్య ప్రక టించారు. కార్యక్రమంలో మడిగే నాగరాజు నారాయణరెడ్డి, శంకర్ రెడ్డి, యాకయ్య, మహేందర్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం సందర్శించారు. ఈ పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లను గురించిన వివరాలను స్థానిక అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలను, పరీక్షల నిర్వహణకు సంబంధించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పరీక్షా కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

*శాయంపేట, మార్చి 10, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని గట్లకానీపర్తి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, మారపల్లి కట్టయ్య, చిందం రవి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రి బాయి పూలే స్ఫూర్తిని కొనసాగిద్దాం

**మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

*మార్చి 10, ప్రభాతవార్త బాలసముద్రం :*

భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు సావిత్రి బాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. మొదట సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు విద్యనందించేందుకు కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. వివక్ష ఎదురవుతున్న విద్యనందించేందుకు పోరాడిన మోధురాలు సావిత్రి బాయి పూలే అని తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలేతో కలిసి బహుజనుల బాగు కోసం పాటుపడిన మహనీయురాలు సావిత్రి బాయి పూలేఅని అన్నారు. మహిళల చదువు కోసం విశేష కృషి చేసిన గొప్ప మాతృమూర్తి, చైతన్య దీప్తి, విద్యా జ్యోతి సావిత్రి బాయి పూలే అని వివరించారు. కాంగ్రెస్ బీసీలను మహిళలను మోసం చేసిందని విమర్శించారు. హక్కుల సాధన కోసం బీసీలు మహిళలు ఏకతాటిపైకి వచ్చి పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయభాస్కర్. పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్ సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ శ్రీనారాయణ, మేకల బాబురావు, ఉడుతల సారంగపాణి, డివిజన్ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



# పొలం బాట పట్టిన విద్యుత్ అధికారులు.

*శాయంపేట,మార్చి 10, ప్రభాతవార్త :*

విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట పట్టారు. సోమవారం మండలంలోని ప్రగతి సింగారంలో విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డిఈ సౌమ్య నాయక్ మాట్లాడుతూ కెపాసిటర్ల వల్ల కలిగే లాభాలు, ప్రమాదాల నివారణ చర్యలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ దేవేందర్ నాయక్, ఏ ఈ చందులాల్, సబ్ ఇంజనీర్ చొక్కా రావు, రైతులు పాల్గొన్నారు.



# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు, మార్చి 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన జిల్లా లో ఉన్న సందర్భంగా ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ గవర్నర్ దత్తత తీసుకున్న జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామమునకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుంటారని అన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వ హించాలని సూచించారు. పరిశుద్ధ పనులు చేపట్టాలని, అతిథి గృహంలోని గదులను శుభ్రం చేయాలని, శానిటేషన్ చేయాలని సంబం ధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ములుగు, తాడ్వాయి మండలంఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎం పీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఇంగ్లీషులో మెలకువలు నేర్చుకోవాలి

సెక్టోరల్ అధికారి అర్షం రాజు



**వెంకటాపూర్, మార్చి 10, ప్రభాతవార్త :** ఒకటి నుంచి ఐదవ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీషులో భాషలో మాట్లాడుటకు మరియు ఇంగ్లీష్ లో మెలకువలను నేర్పించుటకు గాను దిశా ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లా విద్యాశాఖాధికారి పాణిని గారి ఆధ్వర్యంలో ఈ రోజు మోడల్ స్కూల్ జవహర్ నగర్ యందు మండలానికి ఆరు చొప్పున 54 పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి అర్శం రాజు మాట్లాడుతూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, దిశ ఫౌండేషన్ వారు అందచేసే మెటీరియల్ సహకారంతో వీడియో లెస్సన్స్ ద్వారా బోధన చేయాలని సూచించారు...ఈ శిక్షణ కార్యక్రమంలోనే ప్రతి పాఠశాలకు వీడియో పాఠాల మెమరీ కార్డ్, వర్క్ బుక్ లు, ఫ్లాష్ కార్డ్ లు మరియు ఇతర బోదనోపకరణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారుమొదటి దశలో 54 పాఠశాలలు ఎన్నుకొని ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ఇచ్చి ఈ కార్యక్రమాన్ని అమలు పరచడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా 80 రోజుల్లోనే విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నారని వీడియో పాఠాల పట్ల పిల్లలు ఉత్సాహం చూపిస్తున్నందున గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం మరో 54 పాఠశాలలను ఎంపిక చేసి ఈరోజు మోడల్ స్కూల్ జవహర్ నగర్ నందు ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దిశా ఫౌండేషన్ ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, ముబీన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

అయి కోఆర్డినేటర్ గుల్లపల్లి సాంబయ్య



**ములుగు, మార్చి 10, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో అలింకో సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని గారి ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమమును నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐ ఈ కోఆర్డినేటర్ గుల్ల పెల్లి సాంబయ్య గారు మాట్లాడుతూ ఇచ్చిన వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, చెవిటి మిషన్లు, రోలాటర్, టి ఎల్ ఎం కిట్లు మొదలైన పరికరాలను సక్రమంగా వినియోగించుకునేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే పరికరాలకు సంబందించి ఎటువంటి సందేహాలు ఉన్నా, వారి మండల పరిధిలోని ఐ. ఈ.ఆర్.పిలను సంప్రదించాలని, అలాగే ప్రతి సంవత్సరం ఎస్ ఎస్ ద్వారా భవిత పాఠశాలలోకి వచ్చే దివ్యాంగులకు రవాణా భత్యమును, సాధారణ పాఠశాలలో విద్య అభ్యసించే దివ్యాంగ పిల్లలకు ఎస్కార్ట్ అలవెన్స్ ను, దివ్యాంగ విద్యార్థినులకు స్కాలర్షిప్ అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అంతే కాకుండా వచ్చే విద్యా సంవత్సరం నుండి భవిత సెంటర్ లలో జరిగే ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ క్యాంపులను వినియోగించుకోవాలని, అర్హతలను నిర్ధారించుటకు ప్రతి సంవత్సరం జరిగే మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ లకు పెద్ద ఎత్తున హాజరై పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం ములుగు మండల విద్యాశాఖాధికారి శ్రీ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లేనని, దానికి దేవుడిచ్చిన మంచి అవకాశంగా బావించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్స్ అర్షం రాజు, శ్రీనివాస్ రెడ్డి, ములుగు మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు గార్లు, అలిన్ కో ప్రతినిది ప్రీతి గారు, ఆడియాలజిస్ట్ రతన్ సింగ్ గారు, ఐ ఈ ఆర్ పి లు, దివ్యాగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షుడిగా పూనెం ప్రతాప్ ఎన్నిక...

ఆదివాసి అస్తిత్వంకై పోరాడాలని.రాష్ట్ర అధ్యక్షులు పాయం పిలుపు




**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త:** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అత్యవసర రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసారు. ఈసమా వేశంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ హాజరై ఈ సందర్భంగా మాట్లా డారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరిగేంతవరకు గొండ్వాన సంక్షేమ పరిషత్ పోరాడుతుందన్నారు. ఏజెన్సీ న్యాయ కళాశాల ఏర్పాటు చేసేంతవరకు ప్రభుత్వం పై దండయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు.కొన్ని అనివార్య కారణాల వల్ల ములుగు జిల్లా కమిటీని రాష్ట్ర కమిటీ అడ్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కమిటీని చేర్పులు మార్పులు చేస్తూ, ములుగు జిల్లా అధ్యక్షులుగా పూనెం ప్రతాప్ ఎన్నుకోవడం జరిగిందన్నారు., ములుగు జిల్లా జిఎస్పి సంఘ కార్యక్రమం బాధ్యతలు పూర్తిగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకో బడ్డ పూనెం ప్రతాప్ తీసుకుంటారని తె తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆదివాసి సీనియర్ అడ్వకేట్, అడ్వైజర్ కమిటీ సభ్యులు పర్షిక సోమరాజు,రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నేడు కొండపర్తిలో గవర్నర్ పర్యటన

గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు చేసిన

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన జిల్లాలో ఉన్న సందర్భంగా ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ గవర్నర్ దత్తత తీసుకున్న జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామమునకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించు కుంటారని అన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పరిశుద్ధ పనులు చేపట్టాలని, అతిథి గృహంలోని గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ములుగు, తాడ్వాయి మండలంఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎం పీలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటిల్లో ములుగు జిల్లా క్రీడాకారుల విజయ కేతనం



**ములుగు, మార్చి 10, ప్రభాతవార్త :** ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటిల్లో ములుగు జిల్లా నుంచి క్రీడాకారులు 24 మంది క్రీడాకారులు పాల్గొన్నారు . అందులో కొంతమంది క్రీడాకారులు సైక్లింగ్ పోటిల్లో అత్యంత ప్రతిభకనబర్చి విజయకేతనం ఎగురవేయటం తో పాటు గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించి ములుగు జిల్లా కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు.ఈ సందర్బంగా సోమవారం సైక్లింగ్ అసోసియేషన్ అధ్యర్యంలో ములుగు జిల్లా కేంద్రం లో క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులు గా సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ హాజరై క్రీడాకారులకు ఘనంగా సన్మానం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం గా క్రీడాకారులకు సైక్లింగ్ క్రీడల్లో ఉపయోగించే సైకిల్ ను అందించనున్నట్లు బాదం ప్రవీణ్ తెలిపారు.

## రిపోర్టర్ తొగరి శంకర్ మృతి

*ములుగు, మార్చి 10, ప్రభాతవార్త :*

రిపోర్టర్ గా పనిచేస్తున్న తొగరి శంకర్ ఈరోజు మృతి చెందడం తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అతని స్వగ్రామమైన బుద్ధారం లో శంకర్ పార్దివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ములుగు టీ. న్యూస్ రిపోర్టర్ ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత పోలోజు రామూర్తి ఐజేయు జిల్లా అధ్యక్షులు సాక్షి టీవీ రిపోర్టర్ షఫీ మహమ్మద్ టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ ఈటీవీ రిపోర్టర్ గుడ్ల రాజు ఐ న్యూస్ రిపోర్టర్ బానోతు వెంకన్న బిగ్ టివి రిపోర్టర్ సంజీవ్ సీనియర్ కళాకారుడు రహీం మహమ్మద్ సీనియర్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ ఛానల్, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్న

తెలంగాణలో ఆంధ్ర పాలన అనే వార్త రాసి నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు..అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్. వి సుధాకరు.

ఏటూరునాగారం రూరల్,మార్చి 10, ప్రభాతవార్త : మండల పత్రికా, మీడియా ప్రతినిధులకు తెలియజేయునది ఏమనగా నేను వి సుధాకరు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు టీజీఎన్పీడీసీఎల్ ఏటూరు నాగారం లో 20230608 నుండి విధులు నిర్వహిస్తున్నాను. ఏటూరునాగారం ఆకులవారి ఘనపురం ఇంటి నం. 12615/5బి నందు నివాసముంటూ, ఎప్పుడు ప్రజలకు అందు బాటులో ఉంటూ నాకు నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నాను. ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాలు నా విదుల పరిధిలోకి వస్తాయి. నేను రాయలసీమ నంద్యాల జిల్లాలో సాధారణ కుటుంబంలో పుట్టి కష్ట నష్టాలకు ఓర్చి చదివి ఈ ఉద్యోగములో చేరినాను, నేను పుట్టిన రాయలసీమ పని చేస్తున్న తెలంగాణలో నాకు గాని, నా కుటుంబానికి గాని పూర్వీకులకు గానీ ఎలాంటి రాజక్వీయ నేపథ్యము లేదు, నేను బ్రతకడానికి ఉద్యోగ నిర్వాహణలో భాగంగా గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర విభజనలో భాగంగా ఇక్కడకు వచ్చి పని చేస్తున్నాను. ఉద్యోగ నిర్వాహనలో భాగంగా నా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధుల ఆదేశాల మేరకు (ఏ ప్రభుత్వం అధికారములో వున్న) నేను నా పరిధిలోని ఏటూరునాగారం సబ్ డివిజన్లో పని చేస్తూ వున్నాను. నా విధి నిర్వహణలో భాగంగా ఉద్యోగదర్మాన్ని నిర్వర్తిస్తున్నాను. నాకు నా సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు ఇక్కడ ప్రజలు, రాజకీయాలతో నాయకులతో ఎలాంటి వ్యక్తిగత సంభందాలు లేవని తెలియ జేసుకుంటున్నాను.



ఇటీవల నాపై ఓ యూట్యూబ్ చానల్, సోషల్ మీడియాలో ఖితెలంగాణలో ఆంధ్రపాలనఖి అనే వార్త ప్రచారం చేసి నాపై అవినీతి ఆరోపనలు చేస్తూ తప్పుడు ప్రచారం చేశారు. నేను ఆంమ్రధ పాలకున్ని కాను నేను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని టీజీఎన్పీడీసీఎల్ సంస్థలో ఉద్యోగిని మాత్రమే నాకు పొలిటికల్ బ్యాగ్రౌండ్ లేదు, నేను గతంలో ప్రస్తుతం ఎలాంటి రాజకీయ పదవులకు పోటీ పడలేదు గతంలో పోటీకి ప్రయత్నించి మరియు రాజకీయ వారసత్వం ఉన్నవాళ్ల మాత్రమే ఇలాంటి వాటికి అర్హులు. సాధారణ ఉద్యోగి నైన నాకు రాజకీయ రంగు పులిమి, నాపై అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ ముసుగులో నన్ను అడ్డం పెట్టుకొని వాళ్ల స్వార్థపూరిత పనులు చేసుకోవాలని జరుగుతున్న కుట్రలో నన్ను బలి పశువును చేయవద్దని కోరుతున్నాను. కొందరు స్వార్థ పరులైన వ్యక్తులు ఇచ్చే తప్పుడు సమాచారంతో వార్తలను రాసి, ప్రసారం చేసే ప్రింట్, మీడియా మిత్రులు అలాంటి వాటిని ప్రచారం చేసే ముందు నా వివరణ తీసుకుని ప్రసారం చేయాలని సవినయంగా మనవి చేస్తూ నాపై తప్పుడు సమాచారంతో యూట్యూబ్, సోషల్ మీడియాలో చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని నేను ఖండిస్తున్నాను. నా ఉద్యోగ ధర్మం లో ఎక్కడ తప్పులు చేయను మరియు నేను ఎక్కడ నుంచో ఇక్కడ పని చేస్తున్నాను నాకు ఎవరి సహాయ సహకారాలు నేనేప్పటికీ నా ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తున్నాను. నేను ఎవరి దగ్గర డిపార్ట్మెంట్ వర్క్ కు ఎలాంటి డబ్బులు అడగను మరియు తీసుకోను అని తెలియ జేస్తున్నాను. నన్ను అవాసపాలు చేయడానికి మీడియా ద్వారా కొందరు ప్రయత్నిస్తున్నారు. ప్రజలకు మీడియా ద్వారా తెలియజేయడం ఏమనగా, నా పేరు చెప్పి డబ్బులు అడిగినచో అటువంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని, నేరుగా నన్నే సంప్రదించగలరని మనవి చేస్తున్నాను. ఆరోపణలు పూర్తిగా నిరాధారమని నేను ఖండిస్తున్నాను. నా ఉద్యోగ ధర్మం లో ఎక్కడ తప్పులు చేయను మరియు నేను ఎక్కడ నుంచో ఇక్కడ పని చేస్తున్నాను నాకు ఎవరి సహాయ సహకారాలు నేనేప్పటికీ నా ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తున్నాను. నేను ఎవరి దగ్గర డిపార్ట్మెంట్ వర్క్ కు ఎలాంటి డబ్బులు అడగను మరియు తీసుకోను అని తెలియ జేస్తున్నాను. నన్ను అవాసపాలు చేయడానికి మీడియా ద్వారా కొందరు ప్రయత్నిస్తున్నారు. ప్రజలకు మీడియా ద్వారా తెలియజేయడం ఏమనగా, నా పేరు చెప్పి డబ్బులు అడిగినచో అటువంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని, నేరుగా నన్నే సంప్రదించగలరని మనవి చేస్తున్నాను.

# ఇఫ్తార్ విందులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి

మంగపేట మార్చి10, ప్రభాత వార్త

సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మంగపేట మండలం రాజపేట గ్రామంలోని మసీదు నందు జిల్లా ప్రచార కార్యదర్శి, సింగిల్ విండో డైరెక్టర్ కొడం బాలకృష్ణ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మైల జయరాం రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరంజాన్, లేదా రామాధాన్ ఇస్లామీయా చంద్రమాస పంచాంగం నెల పవిత్ర దైవగ్రంథం ఖురాన్ అవతరించింది రమధాన్ మాసంలోని రమదాన్ పండుగకు మరో పేరు ఈద్ ముల్ పిత్రా.. ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు పిత్రాజకాత్ దాన ధర్మాలు చేస్తూ ఉంటారు , అదేవిధంగా పండుగ అనేది ఏ మతానికి సంబంధించింది అయినా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపు కునే రామదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని వివరించారు ఈ కార్యక్రమంలోజిల్లా సోషల్ మీడియా కోఆర్డి నేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి



రాంరెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్, పయ్యావుల బాబురావు, వీర్ల రఘునాథ శ్రీను, వీర్ల జయకృష్ణ, చిన్నఅబ్బులు, కర్రీ వేణు, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చేయూత

**మంగపేట మార్చి10, ప్రభాతవార్త.**



బుచ్చంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గడ్డం సంతోష్ గత వారం క్రిందట అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించినారు ఇట్టి విషయంలో పంచాయతీ గ్రామీణ అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన ప్రకారం. కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం రూపాయలు వేలు అందజేసి. ఓదార్చడం జరిగినది . వీరి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరు నాగయ్య. బుచ్చంపేట గ్రామ మాజీ సర్పంచ్ పగిడిపేల్లి. వెంకటేశ్వర్లు. గ్రామ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీహరి. పల్లె శోభన్. గ్రామ కార్యదర్శి రాచకొండ సోమయ్య గడ్డం పర్మేశ్..మండల కార్యదర్శి ఎం పెళ్లి సమ్మయ్య. యువజన కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు.జంగం భానుచందర్ .ఎడ్ల నరేష్ .నాయకులు పన్నాల కొండల్ రెడ్డి. నక్క శ్రీనివాస్. గ్రామ నాయకులు దార ధర్మయ్య. పగిడిపల్లి రవి. తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో వైద్య శిబిరం

మంగపేట మార్చి10, ప్రభాత వార్త.



మంగపేట మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ్రం పాఠశాలలో ఐ టీ డీ ఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశం ప్రకారం అక్కడి టీచర్స్ కి, స్టూడెంట్స్ అందరి కి హెల్త్ క్యాంప్ కండక్ట్ చేసి, రక్తం నమూనాలను సేకరించి, ఉచితంగా మందులనుఅందజేయడం జరిగిందని వైద్యురాలు యమున తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున, శైలజ పీ హెచ్ న్, ఏ ఎన్ ఎం భాగ్యలక్ష్మి ౹్ర, ఆశాలు తదితరులు పాల్గొన్నారు..

# ఏటూరునాగారం వార్త

# ఏఎన్ఎం సురేఖ కుటుంబానికి ఆర్థిక సాయం

కోవిడ్ సమయంలో విశేష సేవలు అందించిన సురేఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాజెక్టునగర్ ఉప కేంద్రంలో యూరోపియన్ కమిషన్ ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న శ్రీమతి ఏఎన్ఎం సురేఖ అకాల మరణం పొందిన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఐకమత్యాన్ని చాటి , శ్రీమతి సురేఖ కుటుంబానికి అండగా నిలిచి71,000 =00(డెబ్బది ఒక వెయ్యి రూపాయలు)ఆర్థిక సహాయాన్ని అందజేయడాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగస్తులను డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. గోపాలరావు అభినందించారు. ప్రత్యేక చొరవను చాటిన వైద్యం ఉద్యోగుల సంఘం ఐఎన్టిఈసి 31 94 జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి కోశాధికారి వినోదర్ లను ప్రత్యేకంగా అభినందించారు. కోవిడ్ సమయంలో విశేష సేవ లందించడమే కాకుండా అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్య సాధనలో ముందంజలో నిలిచిందని, ఆమె సేవలు మరువలేవని డిఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రణధీర్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ మధు డెమో సంపత్ కార్యాలయ సూపరిండెంట్ విజయభాస్కర్ , డిపిహెచ్ఎం శకుంతల, సీనియర్ అసిస్టెంట్ గణేష్ ,పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఎల్ రవి



**ములుగు, మార్చి 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోనే విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ శాఖ మంత్రి క్యాంప్ ఆఫీస్ లో వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోనే ప్రభుత్వ విద్యారంగ సమస్యలతో సతమతలాడుతున్నది. ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలు, నాణ్యత మైన భోజనం లేక విద్యార్థులు ఇబ్బందు లు పడుతున్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్లోనే దోమలు విపరీతంగా కుట్టడం వల్ల విద్యార్థులు జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దానితోపాటు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబ ్స్మెంట్ విడుదల గాక పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువులు మార్గం మధ్యలోని ఆగిపోతున్నాయని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దీకొండ భరత్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు కోకిల బాలు, నాయకులు దుర్గం యుగెందర్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు ఉద్యోగాల భర్తీ ఆపాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ

పరకాల మార్చి 10 (ప్రభాత వార్త )

ఎస్సీ ల వర్గీకరణకు అసెంబ్లీలో చట్టం అమలు అయ్యేంతవరకు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, రిటర్నింగ్ ఆఫీసర్స్ ఉద్యోగాల భర్తీని నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి పెండల సురేష్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ఏకు శంకర్ ప్రారంభించారు . ఈ ఈ సందర్భంగా శంకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ల వర్గీకరణ అయ్యేంతవరకు ఉద్యోగభర్తీని గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, రిటర్నింగ్ ఆఫీసర్స్ ఉద్యోగాల భర్తీని నిలిపివేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును స్వాగతిస్తున్నామని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు అనుకూలం గా వర్గీకరణ చేస్తాం.. గతంలో రిక్రూట్మెంట్ లో కూడా వర్గీకరణ ప్రకారమే అమలు చేస్తాం.. అవసరమనుకుంటే ఆర్డినెన్స్ తీసుకొస్తామని సీఎం హామీఇచ్చారని గుర్తు చేశారు. జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ రిపోర్ట్ ప్రక్షాళన చేసి మూడు గ్రూపులో నాలుగు గ్రూపులు చేయాలని, 15 లక్షలు ఉన్న మాలలకు ఐదు పర్సెంట్ ఇచ్చారు, 32 లక్షలు ఉన్న మాదిగలకు 9శాతం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు 11శాతం రావలసిన అవసరం ఉన్నదని సీఎం రేవంత్ కు కృష్ణ మాదిగ వినతి పత్రం సమర్పించారన్నారన్నారు. దీనికి సానుకూలంగా రేవంత్ రెడ్డి మాట్లాడి ఆ తర్వాత పరోక్షంగా మాలలకు అనుకూలంగా వ్యవహరిస్తూ మాదిగల అన్యాయం చేస్తున్నారని అన్నారు. వెంటనే గ్రూప్ వన్ గ్రూప్ త్రీ ఉద్యోగుల భర్తీని నిలిపివేసి వర్గీకరణ బిల్లును తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.గత మూడు దశాబ్దాలుగా మాదిగలు విద్య, ఉద్యోగ, రాజకీయంగా తీవ్రంగా నష్టపోయామని ఆరోపించారు. ఆధిపత్య పోరులో మాలలు ముందుకు పోయారని, తమకు ఇచ్చే రిజర్వేషన్లు రెండు శాతం తగ్గించడం అన్యాయమని అన్నారు. అత్యధిక జనాభా కలిగిన మాదిగలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రివర్గంలో చోటు లేదని తెలిపారు .మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డాక్టర్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో లోపాలను సవరించి ఎస్సీ వర్గీకరణ పూర్తి చేయాలన్నారు. ఈ దీక్షలో మండల అధ్యక్షుడు చిలువేరు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు కొమ్ముల చిరంజీవి, చిలువేరు నరేష్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కామరెడ్డి పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల రాజశేఖర్, నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుముల కృష్ణ,పోచారం గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మడి సురేంద్ర, మల్లక్కపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మంగళపల్లి రాజు, వెంకటాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరుభాను, మాదిగ యువసేన మండల కన్వీనర్ పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నిధులు మంజూరు పట్ల కాంగ్రెస్ నాయకుల హర్షం

పరకాల మార్చి10 (ప్రభాత వార్త )

పరకాల పట్టణానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం ప్రభుత్వం రూ. 200 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల పట్టణ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం పరకాల పట్టణంలోని



బస్టాండ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పూర్తయితే పరకాల ప్రాంత విద్యార్థులకు చదువుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని నాయకులు అన్నారు. పరకాల నియోజకవర్గప్రాంతం సైతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సుమారు 3 వేల మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు.ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తున్నందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి , పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ జూడో పోటీలకు అర్హత సాధించిన అంధ విద్యార్థులు...

**అంధ విద్యార్థులను అభినందించిన బల్దియా కమిషనర్...**

**జాతీయ స్థాయి జూడో పోటీల్లో సత్తా చాటిన వరంగల్ అంధ విద్యార్థులు...**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

అంతర్జాతీయ స్థాయి జూడో పోటీలకు అర్హత సాధించిన అంధ విద్యార్థులను బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భం గా వరంగల్ లూయిస్ బ్రెయిలీ ఆదర్శ అంధుల పాఠశాల కు చెందిన



యాజమాన్యం విద్యార్థులు సోమవారం ప్రధాన కార్యాలయం లో బల్దియా కమిషనర్ డా.అశ్విని తా నాజీ వాకడే ను కలిశారు. ఈ సందర్భం గా పాఠశాల బాధ్యులు మాట్లాడుతూ ఫిబ్రవరి 2428 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని లక్నో లో జరిగిన 13 వ నేషనల్ పారా జూడో పోటీలకు అంధుల పాఠశాల కు చెందిన 9 మంది విద్యార్థులు జూడో పోటీలకు ఎంపికై అట్టి క్రీడల్లో పాల్గొని 5 గురు విజేతలుగా నిలిచి బంగారు వెండి కంచు పథకాలను సాధించడం జరిగిందని జి.వినోద్ కుమార్ పి.నాగరాజు అనే విద్యార్థులు మే 816 వరకు కజకిస్థాన్ దేశం లోని ఆస్తానా లో జరిగనున్న ప్రపంచ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భం గా కమిషనర్ విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ సాధించాలనే తపన ఉంటే వైకల్యం అవరోధం కాదని అంధ విద్యార్థుల సంకల్పం గొప్పగా ఉందని అంతర్జాతీయ స్థాయి లో రాణించి నగరానికి వన్నె తీసుకువచ్చారని మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని కమిషనర్ ఆకాంక్షి ంచారు. అనంతరం క్రీడల్లో సాధించిన ట్రోఫీ మెడల్స్ ను కమిషనర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, పాఠశాల కరస్పాండెంట్ నలివేల కల్యాణి, మేనేజ్మెంట్ సభ్యులు మణిశంకర్ ,అంధ విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిని హత్య చేసిన నిద్ధితున్ని మీడియా ముందు ప్రవేశ పెట్టి కోర్టుకు తరలించిన ఎల్కతుర్తి పోలీసులు.....

**భూతగదలే కారణం.....**

### సిఐపులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలం వీర నారాయణపూర్ గ్రామంలో గత శుక్రవారం రాత్రి కన్న కొడుకే దారుణంగా గొడ్డలి తో నరికి చంపాగా .మృతురాలి చిన్న కొడుకు విజయ్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో నిందుతుండైన అజయ్ నీ కోతుల నడుమ గ్రామం వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసులకు ఎదురుపడడంతో అదుపులోకితీసుకున్నాట్లు పోలీసులు తెలిపారు .సోమవారం రోజున మీడియా ముందు ప్రవేశ పెట్టీ కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సిఐ పులి రమేష్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పులి రమేష్ మాట్లాడుతూఎవరైనా భూతగాదాల విషయంలో కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని లేదా ,గ్రామ పెద్దల సమక్షంలో కూర్చో నీ సమస్యను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ పులి రమేష్, తో పాటు ఎస్ఐ ప్రవీణ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ మల్లేషం,కానిస్టేబుల్స్ నిరంజన్,గణేష్, బక్కయ్య,రాజయ్య,హోమ్ గార్డ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ ఆర్చరీ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించిన మన్సూరా హసీబా ను అభినందించిన .. అజీజ్ ఖాన్

ప్రభాతవార్త సుబేదారి:

గత ఫిబ్రవరి నెలలో ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగిన నేషనల్ గేమ్స్



లో ఆర్చరీ పోటీలలో బ్రౌన్స్ మెడల్ సాధించగా సోమవారం రోజు ఉదయం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్చరీ క్రీడాకారిణి మన్సురా హసీబా. ఈ సందర్భంగా క్రీడాకారిణి సన్మానించినా ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ గారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బన్నీ లక్ష్మణ్, క్రీడాకారిణి తండ్రి రబ్బాని గారు పాల్గొన్నారు.

## మీడియా మిత్రులు పరమర్శ

ప్రభాతవార్త ఎలుకతుర్తి

మండలంలోని జీలుగుల గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగెళ్లపల్లి రమేష్ తండ్రి తంగళ్ళపల్లి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుమారులను తంగేళ్లపల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ను పరామర్శించి న మీడియా మిత్రులు వారికి వారి కుటుంబానికి వ్యక్తిగతంగా ప్రగడ సంతాపం తెలియజేశారు...



## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపివో

పర్వతగిరి, మార్చి 10, ప్రభాతవార్త

జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు పర్వతగిరి ఎంపివో పాక శ్రీనివాసులు పర్వతగిరి, దౌల్తానగర్, మాల్యతండా, వైకుంఠదామంలను సందర్శించారు. పారిశుద్ధ్యం నీటివసతి, విద్యుత్, వసతులు కల్పించాలని, సంబంధించిన పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శులు రఘు, విక్రమ్, రాజు, ఎంపీడబ్ల్యూలు ఉన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

*భీమదేవరపల్లి మార్చి 10 ప్రభాతవార్త:*

ముల్కనూర్ లో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున ప్రజా గ్రంధాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీజడ్పిటిసి వంగ



రవి కవ్వ లక్ష్మారెడ్డి హాజరై పూలే దంపతుల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాజీ జడ్పిటిసి వంగ రవి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయినా సావిత్రిబాయి పూలే మహిళలందరినీ విద్యాభివృద్ధి ద్వారానే మేల్కొలుపు వచ్చని కొనియాడారు. సమాజ దేశ అభివృద్ధి కోసం పూలే సహకారంతో ఎన్నో పాఠశాలలు మహిళల కొరకు ఆటగాళ్ల ఎదుర్కొని కృషి చేసిన ఘనత సావిత్రిబాయి పూలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, ప్రజా గ్రంధాలయ కార్యదర్శి డాక్టర్ ఎదులాపురం తిరుపతి సీనియర్ నాయకులు అప్పని బిక్షపతి ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, కూన యాదగిరి, ప్రజా గ్రంధాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు 24 గంటలు అందుబాటులో వుంటూ సేవలందిస్తాం

### వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిపి గా బాధ్యతలు స్వీకరించిన సన్‌ప్రీత్ సింగ్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24_7 ప్రజలకు అందుబాటు లో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు,అదనపు డిసిపిలు పుష్పాగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. తొలుత సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ఝా నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్‌ఝా నూతన పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతస పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొసం పనిచేస్తామని, ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందని, ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీ లు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీ లు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది వున్నారు.



## ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

**25!! రాయితీతో ఈ నెల చివరి వరకు గడువు**

### వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 10 ప్రభాతవార్త:*

ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్, నాన్ లేఅవుట్ పాట్ల యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలనివరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారాద, పి. ప్రావీణ్యలు సూచించారు. సోమవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో వారు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ... ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన



తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించుకొనేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయితితో ఈ నెలాఖరు మార్చి31 వరకు ప్రభుత్వం గడువు కల్పించిందని తెలిపారు. గడువు పొడగింపు ఉండదని, కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిలరు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెల్లించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్. ఆర్ ఎస్ ఉన్న ప్లాటుకు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు, కమిషనర్ నివృతి చేశారు. ఈ సమావేశంలో కుడా పిఓ అజిత్రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి, సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు, టౌన్ ప్లానర్లు, లే అవుట్ రైటర్లు, బిల్డర్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూరులోపైపులైన్ మరమత్తునీటి సరఫరాకు ఆటంకం

*భీమదేవరపల్లి మార్చి 10 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో అంగడి ప్రాంగణంలోని త్రాగునీటి సరఫరా పైప్ లైన్ లోడుతో ఉన్న టిప్పర్ దిగబడడంతో పైప్ లైన్ పగలడంతో తాగునీటి సరఫరా రెడ్డి బజార్, గొల్లవాడ, రాపల్లి బజార్ ,మసీద్ బజార్ , కుమ్మరివాడ, సూపర్ బజార్ వీధి, కమ్మరి వీధి, పైప్ లైన్ మరమ్మత్తు చేపట్టడం జరుగుతుందని రెండు రోజుల తర్వాత వీటికి సరఫరా జరుగుతుందని గ్రామ ప్రజలకు పంచ సెక్రటరీ పూర్ణచందర్ విజ్ఞప్తి చేశారు






## ప్రజావాణి దరఖాస్తులు!! పెండింగ్ లేకుండా చూడాలి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శార

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 10 ప్రభాతవార్త:*

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగి!!!న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, వరంగల్!! ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి లు పాల్గొని ప్రజ!!లసమస్యల పైన వచ్చి!!నఫిర్యాదులను!! స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని!!సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది. ప్రజావాణి లో!!మొత్తం 103 దరఖాస్తులురాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని!!సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 53 దరఖాస్తులు రాగా,!!డిఆర్డిఓ 3, విద్య శాఖ 6, వ్యవసాయ శాఖ 5 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పై!!న దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎక్కువగా భూ సమస్యల పై దరఖాస్తుల వచ్చాయని వాటిని వరంగల్ తాసిల్దార్ కు!!ఎండార్స్ చేస్తూ!! బాధితులకు న్యాయం చేయాలని!!జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి అనంతరము జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు నిన్న జిల్లా కలెక్టర్ల తో సమీక్షి ంచిన తీరును జిల్లా అధికారులతో సమీక్షి ంచడమైనది. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్, ఇరిగేషన్, అగ్రికల్చర్ , మిషన్ భగీరథ, ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు ప్రత్యేకంగా ఎండాకాలంలో త్రాగునీటి సమస్య కరెంట్ సమస్ లు రాకుండా ఆయా శాఖల సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇరిగేషన్,మిషన్ భగీరథ,ఎలక్ట్రిసిటీ శాఖల అధికారులు!! సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు ఫేస్ 1 గ్రామాలలో మంజూరు అయిన వాటికి మార్కెట్ ఇచ్చుటకు మరియు మిగిలిన గ్రామాల నుండి వచ్చిన దరఖాస్తులను లి1, లి2 !! లి3 కేటగిరిలో ఎంపిక చేసిన ఇండ్ల దరఖాస్తులను పరిశీలించుటకు తగు చర్యలు తీసుకోవలసిందిగా పి. డి హౌసింగ్ గణపతిని ఆదేశించినారు హ్యాండ్ బోర్ సెట్లు పాడైన వాటి ప్లేస్లలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులను సంబంధిత అధికారులు ఆదేశించడమైనది. భూగర్భ జలాలను ఎక్కడైతే లో లెవెల్ ఉన్న వాటిని గుర్తించి ఆయా ప్రాంతాలలో నీటి సమస్య లేకుండా చూడవలసిందిగా గ్రౌండ్ వాటర్ మరియు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రబీ సీజన్ లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కొనుగోలు మండలాల ప్రత్యేక అధికారులు సెంటర్ల ఇన్చార్జిలతో మరియు సంబంధిత అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి రవి సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మండలాల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు వచ్చినప్పుడు దాన్యం స్టోరేజ్ కి తారపల్లిలో అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సిందే వారు పేర్కొన్నారు. వారి ధాన్యాన్ని రోడ్లపైన ఆరబెట్టడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున రైతులు గమనించి వాటికోసం నిర్దేశించిన స్థలాలలో మాత్రమే దాన్ని ఆరబోయాల్సిందిగా సూచించారు. డాడీ క్లీనర్స్, హార్వెస్టర్స్, మీటింగ్ ఏర్పాటు చేసి వరి కోత వచ్చే సమయానికి మాత్రమే వరి కోతను కోయాలని రైతులకు అవగాహన కల్పించాల్సిందిగా ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డిఆర్డిఓ కౌసల్యాదేవి డిసిఓ నీరజ డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# " వార్త " కథనంపై ఇంటలిజెన్స్‌వర్గాల ఆరా..!

**- అంతా.. పెద్దసారు కనుసన్నలోనేనా...!?**

**- చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు**

**- కిమ్మనకుండా ఉండిపోయిన అధికారులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలోని ఓ పాఠశాల నిర్మాణ తీరుపై సోమవారం" మమ్మల్ని అడ్డుకునే మగాడు ఎవడు.." అనే "వార్త" జాతీయదినపత్రికలో ప్రచురితమైన కథనంపట్ల ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నట్లు సమాచారం. జనగామ పట్టణంలోని ఉడుముల హాస్పటల్ ప్రాంగణంలోని వ్యవసాయ భూమిలో ఎలాంటి అనుమతులు లేకున్నా.. పట్టా పాస్‌బుక్, నాలా కన్వర్షన్‌లేకుండానే స్థానిక నెల్లుట్ల గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ






అధికారుల నిర్లక్ష్యంతో నిర్మించిన అతిపెద్ద భవంతి నిర్మాణంపట్ల "వార్త" పత్రిక నిజాలను బహిర్గతం చేసింది. కాగా, పాఠశాల నిర్మాణం విషయమై స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో నవాబుపేటకు చెందిన తీగలసిద్ధుగౌడ్ సోమవారం జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఐతే ప్రధాన రహదారి పక్కనే ఎకరా స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద భవన నిర్మాణం తుది దశకు చేరినా...ఇంతవరకు ఆ అక్రమ నిర్మాణంపై అధికారులెవరూ కూడా ఎలాంటి చర్యలకు పూనుకోలేకపోవడంపట్ల ప్రభుత్వానికి రావాల్సిన భవన నిర్మాణం పన్ను, క్రమబద్ధీకరణపన్ను, నాలాపన్ను, ఓపెన్‌ఛార్జెస్ పన్ను ఇవేమీకూడా చెల్లించకుండానే లక్షలరూపాయలు గండికొడుతున్నట్లు సమాచారం. కాగా, మున్సిపల్‌లో కానీ, గ్రామపంచాయతీలలో కానీ ఇంటిపన్నులు, నల్లాపన్నులు కట్టకపోతే నిరసనలు వ్యక్తంచేసే అధికారులు, సిబ్బంది పెద్దభవంతుల నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకున్నా, అదేవిధంగా పాఠశాల నిర్మాణం విషయమై రికార్డుల్లో లేకున్నాకూడా భవన నిర్మాణం పనులు కొనసాగుతుండడంపట్ల అంతా పెద్దసారు కనుసన్నల్లోనే జరుగుతుందా అనే అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయని తెలిసింది. కాగా, ఇదే విషయమై ఇంటలిజెన్స్ వర్గాలు కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ వారి రిపోర్టును పంపించేందుకు ప్రయత్నాలుకూడా జరుగుతున్నట్లు సమాచారం.

# హామీలు తుంగలో తొక్కిన రేవంత్‌రెడ్డి

*నర్మెట, మార్చి10 ప్రభాతవార్త :*

ఎన్నికల హామీలన్నీ తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగునీరు అందించక రైతులను నిండా ముంచిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర నాయకుడు దశమంతరెడ్డి అన్నారు. మండల కన్వీనర్ చొక్కం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఎండినవరి పొలాలను సోమవారం పరిశీలించిన ఆయన మాట్లాడారు. ఎకరాకు ఏడాదికి రూ.15వేలురైతు భరోసా ఇచ్చి రైతును రాజును చేస్తానన్న రేవంత్ రెడ్డి ఏడాదిగా ఒక్క పైసా ఇవ్వకుండా రైతులను నిండా ముంచాడని ఎండిన వరి పొలాలకు తక్షణం రూ.50వేలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాల్వల ద్వారా పొలాలకు తక్షణం నీరందించాలని లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో రైతు ఉద్యమాలను చేపడుతామని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి పరిస్థితి కూడా అలాగే అవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు దేవరాయ ఎల్లయ్య ధరావత రాజు చింతకింది సంతోష్ ధరావత్ వినోద్, జంగిటి నాగేశ్వర్ చెవుల రాజు, రాజబోయిన జహంగీర్, సిద్ధులు పాతూరి నారాయణరెడ్డి, మహిపాల్ రెడ్డి, బైక్ ఆన్ రంజిత్ పులికాపిల్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులా.. మజాకా..!?

**-అనుమతులు నిల్.. 15ఏళ్లుగా ఎస్‌పీఆర్ పాఠశాల కొనసాగింపు..!!**

**- అధికారులు ఏం చేస్తున్నారు..?!**

**- గ్రీవెన్స్‌లో ఫిర్యాదుతో వెలుగుచూసిన నిజాలు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఎలాంటి అనుమతులు లేకుండానే యధేచ్ఛగా అధికారుల అండదండలతో ఏళ్లతరబడి కొనసాగించడంపట్ల అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది.



ఈవిషయమై జనగామ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం గ్రీవెన్స్‌లో జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నవాబుపేటకు చెందిన తీగల సిద్దుగౌడ్ చేసిన ఫిర్యాదుతో వెలుగుచూసిన వైనం. లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్‌పీఆర్ పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేకున్నా గత 15సంవత్సరాల నుంచి నడుపుతున్నారని, దీనికి సంబంధించి గ్రామపంచాయతీ అధికారులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు, విద్యుత్‌శాఖ అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని, అగ్నిప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అనుమతులు లేకున్నాకూడా అనుమతుల కొనసాగింపుపై అధికారుల నిర్లక్ష్యం ఏవిధంగా ఉందో తెలుస్తుందన్నారు. గ్రామపంచాయతీ నుంచి ఎస్‌పీఆర్ పాఠశాలకు ఇంటినెంబర్‌లేకుండా కరెంట్ ఎలా ఇచ్చారని, ఫైర్ ఎన్‌ఓసీ లేకున్నా విద్యాశాఖ అధికారులు పాఠశాలను పర్యవేక్షించకుండా అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రతీ సంవత్సరం పాఠశాల భవనానికి కూడా వెళ్లకుండా వారి దస్తావేజులు పర్యవేక్షించకుండా అనుమతులు ఇవ్వడం, పాఠశాలలు నిర్వహించడం పూర్తిగా అవినీతి, అక్రమాలతోనే నడుస్తున్నట్లుగా ప్రజలు చర్చించుకోవడంపట్ల ఎన్నో అనుమానాలు రేకెత్తిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రత్యక్ష పర్యవేక్షణలో విచారణ చేపట్టి నెల్లుట్ల గ్రామపంచాయతీ అధికారులపై పూర్తి విచారణచేసి గ్రామపంచాయతీ పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని భవనాలు, పాఠశాలలు, ఫైర్‌శాఖ, రెవెన్యూశాఖ అధికారుల అవినీతిని పూర్తిగా పరిశాలించి విచారణ చేపట్టి సంబంధిత భవన యజమానులపై, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అనుమతులు లేని అక్రమ పాఠశాలలను సీజ్‌చేసి చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్‌లో కోరినట్లు తెలిపారు. కాగా, ఈవిషయమై గ్రామపంచాయతీ అధికారులను వివరణ కోరగా... ఎస్‌పీఆర్ పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేవని... అది సీలింగ్ భూములకింద ఉందని, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో కోర్టు కేసు నడుస్తుందని, పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# రాష్ట్రానికి గ్రహణంలా రేవంత్‌రెడ్డి

**- పరిపాలన దక్షతలేని నాయకుడు**

**- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్‌రెడ్డిపై విరుచుకపడ్డారు. సోమవారం హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్తూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నివాసంలో భోజనం అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిలతో కలిసి హరీష్‌రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి పరిపాలనా దక్షత లేనినాయకుడు అని మండిపడ్డారు. రేవంత్ తెలంగాణరాష్ట్రానికి గ్రహణంలా పట్టరాని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎంకు ముందుచూపు లేదని, ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడి ప్రాజెక్టులు నిండినప్పటికీ ఆ నీటిని ఒడిసిపట్టే పని చేయలేదని విమర్శించారు. దేవాదుల పంప్‌హౌజ్‌లను 33రోజులపాటు బంద్ చేయడం వలన ఆ నీరంతా కిందకి వెళ్లిపోయిందని.. దాని ఫలితమే వరంగల్ ఒకలక్ష ఎకరాల పంట ఎండిపోతోందని అన్నారు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పాలన 20శాతం కమిషన్ పాలన అని, ఫైనాన్స్, రెవెన్యూ, మున్సిపల్ గ్రేటర్‌పరిధిలో ఏ పని పూర్తి కావాలన్నా 20శాతం కమిషన్ ఆయనకు ముట్టాల్సిందేనని ఆరోపించారు. పరిపాలన చేతగాక సీఎం, మిగతా కాంగ్రెస్ నేతలు ప్రతిపక్షంపై నిందలు వేస్తున్నారని.. లేదా ప్రకృతి మీద నిందలు వేస్తున్నారని తెలిపారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువు అని హరీష్ రావు ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణలో కురిసిన ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టారని, పదేళ్ళలో ఎప్పుడూ కరువు రాలేదని పేర్కొన్నారు. రేవంత్ సర్కారుకు చేతగాక నీరంతా సముద్రంపాలు చేశారని మండిపడ్డారు. వానాకాలంకు చెందిన కోట్ల బోనస్ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్‌లలో జమకాలేదని, యాసంగి పంట కోతకు వచ్చినా వానాకాలం బోనస్ డబ్బులు ఇంకా పడలేదన్నారు. రేవంత్ మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప చేతలు గడప దాటడంలేదన్నారు. వరంగల్, జనగామ జిల్లా రైతుల పంటలు కాపాడాలని బీఆర్ఎస్‌పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**-ఉపాధిరంగాల్లో మహిళల గణనీయాభివృద్ధి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 80శాతం వరకు మహిళలే జిల్లా అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో వారి కృషిఎంతో ఉందని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు వెళ్ళాలన్నారు. బాలికలు అంటే చిన్నచూపు చూడటం మానేయాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడదని, వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళ పాత్ర గణనీయమని, మహిళలు ఆర్థికాభివృద్ధి కలిగి ఉండాలని, ప్రతి ఆడపిల్లను తమ తల్లితండ్రులు ఖచ్చితంగా చదివించాలని, వారికి అండగా నిలవాలని, అదే విధంగా మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత, ఉద్యోగరీత్యా జీవితంలో సమతుల్యత పాటించాలని తెలిపారు.అనంతరం కేక్ కట్ చేశారు. అలాగే ఐడీఓసీని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. అదేవిధంగా వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులకు ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతోపాటు బహుమతులను ప్రధానంచేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్రషా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, డీఆర్డిఏ వసంత, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, టీజీవోస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ ఖాజా షరీఫ్, సీడీపీవో రమాదేవి, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ హెచ్. శారద, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నల్లబెల్లి, మార్చి 10, ప్రభాతవార్త*

ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింట సౌభాగ్యం వెలిగిపోతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం గ్రామంలో సోమవారం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహ నిర్మాణం ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన గుర్తు చేశారు. మాట తప్పని, మడుమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్



ప్రభుత్వమని ఇందుకు నిదర్శనమే జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలే అని ఆయన గుర్తు చేశారు. ప్రజలు ఆందోళన చెందవద్దని విడుదల వారిగా ప్రతి గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలతో పేద ప్రజల్లో ఆనందం విరజిల్లుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఇందిరమ్మ గృహ నిర్మాణానికి రూ.5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పొలం ఉమారాణి, హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహమూర్తి, మండల పంచాయతీ అధికారి రవి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమేష్, స్థానికులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

*నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త*

విద్యారంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా వారు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాభోయే శాసన సభ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించుట గూర్చి ప్రస్తావించాలని, వరంగల్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగ సమస్యలతో సతమతమవుతున్నది. ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలు, గురుకుల, కేజీబీవీ, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచామని ప్రకటించిన అవి అమలు కావడం లేదు. గత సంవత్సర కాలం నుంచి హాస్టల్స్ మెస్ బిల్లులు కూడా పెండింగ్‌లోనే ఉన్నాయని గత ఆరు



సంవత్సరాల నుండి వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయలేదనాని, హాస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు, యూనివర్సిటీలకు చాలీచాలని నిధులతో కనీస మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో విద్యనభ్యాసించాల్సిన పరిస్థితి నెలకొందని, కావున ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజురియంబర్స్‌మెంట్స్, మెస్‌చార్జీలు తక్షణమే విడుదల చేయాలని ధరలకు అనుగుణంగా మధ్యాహ్నభోజన చార్జీలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు వినోద్‌కుమార్, పైసా గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# ఘనగా సావిత్రిబాయిపూలే వర్ధంతి వేడుకలు

*నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త*

సావిత్రిబాయి 129వ వర్ధంతిని వరంగల్ జిల్లా బీసీ హక్కుల సాధన సమితి నర్సంపేట పట్టణ కమిటి కన్వీనర్ మహాదేవుని జగదీష్ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని బీసీ హక్కుల సాధన సమితి పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు, దళితులకు న్యాయం జరిగిందన ఎమ్మెల్సీ జాబితాలో ముందు ప్రాధాన్యత బీసీలకు ప్రకటించిందని రానున్న మున్సిపల్, పంచాయతీ, జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి రవికుమార్, ఆకారపు మోహన్, ఓర్సు సాంబయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**ఐద్వా ఆధ్వర్యంలో....**

మనువాదం మెజారిటీ ప్రజలకు చదువులు నిషేదించిందని వేల ఏండ్ల వెనుకబాటు తనానికి కారణమైతే నేటి ఈ నాగరిక సమాజానికి




అక్షరదివిటి అందించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఫరిదా, బిట్ర స్వప్నలు పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఐద్వారా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కోశాధికారి వజ్జంతి విజయ, రుద్రారపు లక్ష్మి, పట్టణ నాయకులు, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర, బి.లక్ష్మి, జెట్టి విజయలక్ష్మి, తోటకూరి రజిత, పాశం శ్రీలత, ఉదయగిరి సరిత, పంబీ జ్యోతి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

మండల కేంద్రంలో సావిత్రిబాయి వర్ధంతి దినోత్సవాన్ని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలే తొమ్మిదవ ఏటనే 12 ఏండ్ల వయసున్న జ్యోతిరావుపూలేను వివాహం చేసుకున్న తర్వాత అగ్రకుల బ్రాహ్మణీయ మనువాద సమాజంలో స్త్రీలకు చదువుకునే అర్హత లేదు. ప్రత్యక్ష బానిసత్వం దోపిడీ అణిచివేతకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాలంటే చదువు ఒక్కటే మార్గమని భావించిన సావిత్రిబాయిపూలే తన భర్త జ్యోతిరావుపూలే ద్వారా చదువు నేర్చుకునొ అగ్రవర్ణాల మహిళలతో సహా విద్యకు నోచుకోని మహిళలైన బీసీ కులాలను దళితులకు చెందిన మహిళలకు విద్యనందించేందుకు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి సావిత్రిబాయిపూలే అని ఆమె సేవలు సమాజానికి ఎనలేనివని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోల లింగయ్య, తంగెళ్ల వేణు, గుండెబోయిన రాజన్న, బాషబోయిన సమ్మయ్య, బూస కుమారస్వామి, మావురి హరీష్, కోయల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల విద్యకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఎమ్మెల్యే దొంతికి కృతజ్ఞతలు తెలిపిన వేముల సాంబయ్యగౌడ్**

*నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త*



నర్సంపేట నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిఆర్మణానికి 200 కోట్ల రూపాయలను మంజూరి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట శాసన సభ్యులు మాధవరెడ్డికి నర్సంపేట మున్సిపాలిటి మాజీ ఫ్లోర్‌లీడర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల సాంబయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సోమవారం పుష్పగుచ్ఛాని అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేయడానికి 200 కోట్ల చొప్పున 55 నియోజకవర్గాల్లో 1100 కోట్లతో నిధులు విడుదల చేస్తూ జీవో విడుదల చేశారని అన్నారు. ఈ యొక్క నిధులు మంజూరు మొదట విడుతలోనే నర్సంపేట నియోజకవర్గానికి రావడానికి కృషి చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికికి ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# బస్సులో మరిచిపోయిన మొబైల్ ఫోన్ అందజేసిన డిపో ఉద్యోగులు

*నర్సంపేట, మార్చి 10, ప్రభాతవార్త*



నర్సంపేట డిపోకి చెందిన టీజీ03జడ్0008 ఎక్స్‌ప్రెస్ బస్సు భద్రాచాలం నుండి నర్సంపేటకి వస్తున్న క్రమంలో కురవి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన కల్లెపు పుష్పమ్మ అనే ప్రయాణికురాలు ఉదయం బయారంలో బస్సు ఎక్కి మహబూబాబాద్ బస్టాండ్ రాగానే బస్సులో తన మొబైల్ ఫోన్ సుమారు 15వేల విలువగలది మరిచిపోగా అది గమనించిన కండక్లర్ జీకేస్వామి, డ్రైవర్ దస్తగిరి, డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని సమక్షంలో నర్సంపేట సెక్యూరిటీ విభాగం వద్ద ప్రయాణికురాలు బంధువు కల్లెపు వెంకటేష్‌గౌడ్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కండక్టర్ డ్రైవర్‌ని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో ఏడీసీ ఖలీల్, టీఎస్‌టీ రాజు, ఎస్‌డీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

*చెన్నారావుపేట, మార్చి 10, ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని జీడిగడ్డ తండ గ్రామంలో నెలకొంది.గ్రామానికి చెందిన వారు ఇటీవలే కూలీ పనుల కోసం వెళ్తూ కోనాపురం గ్రామ సమీపంలో గూడ్స్ వాహనం బోల్తాపడగా ఒకరు మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే.ఇందులో తండాకు చెందిన బాధావత్ ఈర్య(56) ఆరోగ్యం విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంలో చేర్పించారు.కాగా చికిత్స పొందుతూనే సోమవారం ఉదయం మృతి చెందాడని స్థానికులు తెలిపారు.అతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

# పోలీసు వ్యవస్థను ప్రజలు గౌరవించేలా సమర్థవంతంగా పనిచేయండి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పోలీస్ వ్యవస్థను ప్రజలు గౌరవించేలా సేవలు అందించేందుకు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 మంది ఫిర్యాదుదారుల పిటిషన్ లను స్వీకరించి



ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలని, వారితో స్నేహభావంతో మెలుగుతూ వారి ఫిర్యాదులను స్వీకరించి సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, సంఘవ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పోలీసులకు తెలుపాలని ఎస్పీ పేర్కొన్నారు.

## జయశంకర్ వార్త

# సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ పై అవగాహన సదస్సు

భూపాలపల్లి, మార్చి 10, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా పరిధిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సోమవారం ఎల్ఆర్ఎస్ 20 20 అప్లికేషన్లపై స్థానిక రియల్టర్లు మరియు ఏజెంట్లు దస్తావేజుల లేఖరులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ 20 20 లో అప్లికేషన్లు పెట్టుకున్న వారు మార్చి 31 వరకు 25!! రాయితీ ప్రభుత్వం కల్పిస్తున్నందున ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదే సందర్భంలో సబ్ రిజిస్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ 20 20 లో అప్లై చేయనివారు సేల్ డిడి సమయంలో ఎల్ఆర్ఎస్ మరియు రిజిస్ట్రేషన్ ఫీజు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు అని తెలిపారు. ఈ సందర్భంగా రియాల్టర్లు వారి వారి అనుమానాలకు ప్రభుత్వం కల్పించే అవకాశాలను మరియు రిజిస్ట్రేషన్ విషయాలపై అవగాహన కల్పించారు. సబ్ రిజిస్టర్ రాము, టిపిఓ సునీల్ కుమార్, రియాల్టర్లు అలుగం సుధాకర్, సరిగంటి రమేష్, డాక్యుమెంట్ రైటర్లు ప్రకాష్ రావు, రాజేందర్ పాల్గొన్నారు.

# ఆసుపత్రి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, మార్చి 10, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి కోరారు. సోమవారం ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆసుపత్రి ఏసీ ఎన్వో డాక్టర్ పద్మజకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నర్సులకు సిక్ రూమ్ ఏర్పాటు చేయాలని, జనరల్ మజ్దూర్ పోస్టింగ్ లను రొటేషన్ పద్ధతిలో పెట్టాలని, !!ఉద్యోగులకు (పురుషులకు) వాష్ రూమ్ మరియు డ్రెస్ చేంజింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా స్టాఫ్ నర్స్ లకు డ్రెస్ చేంజింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్ లో అడ్మిట్ అయిన పేషెంట్ ల సహాయకులకు వెయిటింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్ సిబ్బందికి కే.ఎల్.పీ నుండి క్యాంటీన్ తెప్పించాలని, !!పిల్లల వార్డ్ ను సపరేట్ గా ఏర్పాటు చేయాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య, జనరల్ సెక్రటరీ వసునూటి రాజేందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు శేషరత్నం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్, బ్రాంచ్ సెక్రటర్లీ. రమేష్, హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ మహబూబీ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శశి, హాస్పిటల్ ఇంచార్జ్ రామ్ చందర్ , విద్యాసాగర్, కప్పల కుమార స్వామి, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగరావు , బండ బాపు , రాములు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు రైతులకు సహాయకారులుగా ఉండాలి

**పొలం బాట"లో ఎస్ఈ మాల్సూర్ నాయక్**

రేగొండ,మార్చ్10 ప్రభాతవార్త :




విద్యుత్ అధికారులు రైతులు ఒకరికొకరు సహాయ కారులుగా ఉండాలని ఎస్ఈ మల్సూర్ నాయక్ అన్నారు. మండలంలోని రామన్నగూడెంతండాలో సోమవారం నిర్వహించిన పొలం బాట కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ రైతులు విద్యుత్ పరంగా ఉన్న తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని లూస్ వైరింగ్,మిడిల్ పోలింగ్ వల్ల అధిక ప్రమాదాలు జరుగుతున్నందున పొలం బాట కార్యక్రమం లో ఈ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ సమస్యలను పరిష్కరించడం కోసం ప్రత్యేకంగా స్తంభాలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవాలని వాటి ద్వారా విద్యుత్ అధిక సరఫరాను నియంత్రించి మోటార్ సామర్థ్యాన్ని పెంచే విధంగా కెపాసిటర్లు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ నాగరాజు, ఏఈ రాజు, ఏఎల్ఎం రాహుల్, విజయ్ కుమార్, అన్నాన్ రంజిత్ మహేందర్, రైతులు దేవేందర్, శ్యామారావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జవానికి ప్రాజెక్ట్ ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అదనపు కలెక్టర్ పిర్యాదులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ృ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కామాక్షి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:



మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఉన్నతమైన లక్ష్యాలను సాధించుకుంటూ ముందడుగులు వేయాలని వాసవి కామాక్షి వనిత క్లబ్ సభ్యులు తెలిపారు.. సోమవారం జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య మహిళలను సన్మానం చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అధ్యక్షురాలు కొత్తూరి మాలతి, కార్యదర్శి యాంసాని రేణుక, కోశాధికారి రేపాల మాదిరి, కామాక్షి వనిత క్లబ్ సభ్యురాలు పాల్గొన్నారు.

# 4వ రోజు ప్రశాంతంగా కొనసాగిన ఇంటర్ వార్షిక పరీక్షలు

మహాదేవపూర్, మార్చి 10, ప్రభాతవార్త

మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఇంగ్లీష్ పరీక్షకు జనరల్ విద్యార్థిని విద్యార్థులు 109మరియు ఒకేషనల్ 34 విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. కాగా 3 విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. పరీక్ష జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా డి.ఈ.సి. సభ్యులు విజయ దేవి, సిట్టింగ్ స్క్వాడ్ యాకూబ్ కళాశాలను తనిఖీ చేశారు కాగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెంట్ చంద్ర పలకల ప్రసాద్ డిపార్ట్మెంటల్ అధికారి బుర్ర రాజాబాబు తెలియజేశారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ మూడవ మహాసభలను విజయవంతం చేయాలి

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకుడు దారకొండ శంకర్**

గణపురం మార్చి 10 ప్రభాతవార్త



తెలంగాణ ప్రజా ఫ్రంట్ మూడవ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకుడు దారకొండ శంకర్ అన్నారు. మండలంలోని చెల్పూర్ గ్రామంలోని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ. ఈనెల 16న భూపాలపల్లిలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతల రాజన్న భవన్ లో మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ప్రజల ఆశలు అడి ఆశలైన వేమలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ సమాజం ఏడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేసిందని తెలిపారు. ఈ సందర్భంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా మూడో మహాసభకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు కార్మికులు కర్షకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు రౌతు లక్ష్మి ృ, బొమ్మిడి శంకరి, గంజి భద్రమ్మ, భామల్లపల్లి రమేష్, ఒంటెడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ్ ఫైనాన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం

భూపాలపల్లి టౌన్, మార్చి 10, ప్రభాతవార్త :



వినియోగదారులకు సత్వరమే సేవలు అందించే విధంగా సోమవారం జిల్లా కేంద్రంలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభోత్సవం జరిపినట్లు వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు, తెలంగాణ మార్కెటింగ్ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రికవరీ కుమార్ స్వామి, సురేష్ కుమార్, ఉపేందర్ పాల్గొని శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# మండలంలో సీఆర్పిల పనితీరు అగమ్యగోచరం

**-కాంప్లెక్స్ హెచ్.ఎంలకు సహకరించని సీఆర్పిలు**

**-కాంప్లెక్స్ హెచ్.ఎంలకు, సిఆర్పిలకు సమన్వయ లోపం**

**-విధుల పట్ల సిఆర్పిల నిర్లక్ష్యం**



*బయ్యారం,మార్చి10,ప్రభాతవార్త:*




విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా ఏజెన్సీ పాఠశాలలో విద్యా వ్యవస్థ పనితీరు అగమ్య గోచరంగా తయారైంది. అడిగేవారు లేరని ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండలంలో కాంప్లెక్స్ హెచ్.ఎంలకు పరోక్ష సహకారం అందిస్తూ ఎప్పటికప్పుడు సిఆర్పిలు పనిచేయాల్సి ఉన్నా కొందరు వారి విధులు సక్రమంగా నిర్వర్తించడంలేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సంబందిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో 68ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని 45ఎంపిపిఎస్, 9ఎంపిపి హెచ్.ఎస్, జియుపిఎస్5, ఏహెచ్ఎస్1, ప్రైవేట్ పాఠశాలలు 5, కేజీబివి1, ఏకలవ్య 1 ఉన్నాయి. మండలంలో సిఆర్పిలు 5, కాంప్లెక్స్ హెచ్.ఎంలు 8మంది విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలో అత్యవసరంగా ఎవరైనా ఉపాధ్యాయ సిబ్బంది సెలవు పెడితే కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఇచ్చిన సమాచారం మేరకు ఆ పాఠశాలలో సిఆర్పి విధులు నిర్వహిస్తూ కాంప్లెక్స్ సిబ్బందితో మండల విద్యాశాఖ అధికారితో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలి. మండలంలోని కాంప్లెక్స్ హెచ్.ఎంలకు సమాచారం లేకుండానే అరకొర విధులు నిర్వహిస్తున్నారు. ఇవేకాకుండా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కొత్త జాబ్చార్ట్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను, నిర్వహించడంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సహాయం చేయడానికి, పాఠశాల సముదాయ రికార్డుల నిర్వహణ, క్లస్టర్ పాఠశాలల నుండి డేటా సేకరణ, ఏకీకరణ, పాఠశాల, తరగతి వారిగా పాఠశాలలో బడిబయట ఉన్న పిల్లల డేటా సేకరించడం, పాఠశాల కాంప్లెక్స్ వారిగా మంజూరు చేయబడిన ఉపాధ్యాయ పోస్టుల డేటా సేకరించడం, నివాస ప్రాంతంలో ఒకటి నుండి మూడు కిలోమీటర్ల పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల విద్యపై డేటా సేకరణ నిర్వహించాలి. కేజీబివిలు, ఆర్ఎస్టిలు, ఎన్ఆర్ఎస్టిలు, పాఠశాల సముదాయాలకు సంబందించిన డేటా సేకరణ, సంబందిత పాఠశాల సముదాయ పరిధిలోని అన్ని పాఠశాలలను నెలలో కనీసం రెండుసార్లు సందర్శించడం చేయాలి. పాఠశాల గ్రాంట్ల వినియోగం, రికార్డుల నిర్వహణ తదితర రికార్డులను పరిశీలించాలి. అదేవిధంగా పాఠశాల నిర్వహణ కమిటీల సమావేశాలకు హాజరుకావడం, సమావేశాలలో పిల్లల పనితీరును ప్రదర్శించడానికి ప్రోత్సహించడం పాఠశాలల్లో అమలులో ఉన్న కంప్యూటర్ విద్యను పరిశీలించడం, పాఠశాల సముదాయ స్థాయిలో పిల్లలకు వివిధ అవసరాలకు అనుగుణంగా పోటీలు నిర్వహించడం, మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయడం, పర్యవేక్షించడం, పాఠశాలలో చేరిన పిల్లలందరిని జాగ్రత్తగా చూసుకోవడం, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడం చేయాలి. మండలంలో సిఆర్పిల విధులు కాగితాలకే పరిమితం, కాంప్లెక్స్ హెచ్.ఎంలు, సిఆర్పిల పనితీరును మండల విద్యాశాఖ అధికారి పరిశీలించాలి. క్షేత్రస్థాయిలో ఎక్కడా వీరి పనితీరు స్పష్టంగా కనపడని రహస్యంగానే మిగిలిపోయింది.

# రైతులను నిండా ముంచేస్తున్న ట్రేడర్లు

**-ఈనామ్ మార్కెట్లో ఎలాంటి కమిషన్ ఉండదు**

**-మానుకోట మార్కెట్లో వందకు రూపాయి నుండి రెండు వరకు కటింగ్**

**-పట్టించుకోని మార్కెట్ అధికారులు**

**-మార్కెట్ ట్రేడర్లపై అసహనం వ్యక్తం చేస్తున్న రైతులు**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి10,ప్రభాతవార్త:*



వ్యవసాయ రైతులు ఆరుగాలం కష్టపడి పంటపండించి తమ పంటను విక్రయించుకోవడానికి మార్కెట్ తీసుకరాగా సరకును కొనుగోలు చేసిన ట్రేడర్లు కటింగ్ల పేరుతో రైతులను నిండా ముంచెస్తున్నారు. రైతును రాజు చేయాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనామ్ విధానాన్ని తీసుకొచ్చి రైతుల నుండి ట్రేడర్లు ఎలాంటి కటింగ్ లేకుండా పూర్తి డబ్బులు చెల్లించే విధానాన్ని తీసుకొచ్చింది. అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ ట్రేడర్లు, అధికారులు, పాలకమండలి కుమ్మక్కై రైతుల నుండి రూపాయి, రెండు రూపాయల వరకు కటింగ్ చేస్తూ నడ్డివిరుస్తున్నారు. గత ఏడాది కంటే ఈ యెడాది మిర్చి ధర పూర్తిగా పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలో కూరుకపోగా కటింగ్ల పేరుతో రైతులను ఇంకా ఊబిలోకి నెట్టివేస్తున్నారు.

-రైతులు మాట్లాడుతూ తాము కష్టించి మిర్చి పంట పండించి మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్కు తీసుకరాగా సోమవారం ధర పూర్తిగా తగ్గడంతో పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని నిరాశలో ఉండగా తమ సరుకును కొనుగోలు చేసిన ట్రేడర్లు వారి రశీదు పట్టుకొని డబ్బుల కొరకు వారి వద్దకు వెళ్లగా వారు ఇవాల డబ్బులు ఇస్తే రూ.2కటింగ్ ఉంటుందని, రేపు ఇస్తే రూ.1కటింగ్ ఉంటుందని చెప్పడంతో వెంకటరెడ్డి అనే రైతు ఈనామ్లో కటింగ్ ఉండదని ప్రశ్నించగా సదరు ట్రేడర్ యజమాని మానుకోటలో ఇలానే ఉంటుందని, మార్కెట్ అధికారులతో మాట్లాడుకున్నామని నేను ఒక్కడినే కాదు మానుకోట మార్కెట్ ట్రేడర్లు అందరం ఇలానే తీసుకుంటున్నామని ఎవరినైనా అడిగి తెలుసుకో అని జవాబు ఇచ్చాడు. ఎం చేయాలో తెలియక కటింగ్ చేసుకొని మిగిలిన డబ్బులు ఇవ్వగా తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. మాహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో దళారులు లేరనుకుంటే ట్రేడర్ల రూపంలో దళారులు తయారైయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబందిత జిల్లా అధికారులు ఇట్టి విషయంపై విచారణ చేసి ట్రేడర్లపై వారికి సహకరిస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

**వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వివరణ:**రైతుల నుండి కొనుగోలు చేసిన సరకులకు రూ.1 నుండి రూ.2రూపాయల వరకు ట్రేడర్లు కటింగ్ చేస్తున్నారని అడుగగా అంతటా ఇలాగే జరుగుతుంది వారు గతంలో మాట్లాడుకున్నారని, వారికి టిడిఎస్ టాక్సిలు పడుతాయని ఇవాళ ఇస్తే 2రూపాయల కటింగ్ రేపు ఇస్తే 1రూపాయ కటింగ్ ఉంటుందని ప్రభుత్వ జీవో కూడా ఉందని వారికి వత్తాసు పలికారు. నేను ఇతర మార్కెట్లో కూడా తెలుసుకున్నానని ఇలానే తీసుకుంటున్నారని వారు చెప్పారని తెలిపారు.

## మహబూబాబాద్ వార్త

### స్త్రీ విముక్తి దాత సావిత్రిబాయిపూలే

**-గిరిజన సామాజిక చైతన్య వేధిక రాష్ట్ర అధ్యక్షులు కిషన్నాయక్**

*కురవి,మార్చి10,ప్రభాతవార్త:*



స్త్రీ విముక్తిదాత సావిత్రిబాయిపూలే అని గిరిజన సామాజిక చైతన్య వేధిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్నాయక్ అన్నారు. సావిత్రిబాయిపూలే 128వ వర్ధంతిని పురస్కరించుకొని కురవి మండలకేంద్రంలోని నాగార్జున విద్యాలయంలో కరస్పాండెంట్ భూక్య రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా మహిళల కోసం విద్యను అందించిన గొప్ప త్యాగమూర్తి సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. స్త్రీ విద్య కోసం, సమానత్వం కోసం తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో సామాజిక విప్లవానికి పూనాది వేశారన్నారు. మూడనమ్మకాల మీద, సతీసహగమనం, బాల్య వివాహాలు, వితంతు పునర్వివాహానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప త్యాగశీలి అని తుదిశ్వాస వరకు ప్రజల సేవకే అంకితం చేశారన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, కవిత, ఉపాధ్యాయ బృందం నాగమణి, త్రివేణి, సంధ్య, జ్యోతి, మానస, సునిత, శృతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

### కుమ్మర సంఘం నూతన గ్రామకమిటీ ఎన్నిక

*మరిపెడ,మార్చి10,ప్రభాతవార్త:*



మండలంలోని అనేపురం గ్రామంలో మండల కుమ్మర సంఘం గౌరవ అధ్యక్షులు కొయ్యడ రామయ్య ఆదేశాల మేరకు కుమ్మరి సంఘం నూతన గ్రామకమిటీని ఎన్నిక చేశారు. గౌరవ అధ్యక్షులుగా మలికంటి కొమురయ్య, గౌరవ సలహాదారు మలికంటి వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు మలికంటి యాకన్న, ప్రధాన కార్యదర్శిగా మలికంటి యాకన్న, కోశాధికారిగా మలికంటి గోవర్ధన్, మండల బాధ్యులుగా మలికంటి నాగరాజు, ప్రచార కార్యదర్శిగా మలికంటి శేఖర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు అలువాల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి దూకుంట్ల వెంకన్న, కోశాధికారిగా పాలబిందెల సోమయ్య, గౌరవ సలహాదారులు రాచకొండ రామచంద్రయ్యలు పాల్గొన్నారు.

### ఘనంగా పార్వతి రామలింగేశ్వరస్వామి కళ్యాణం

*కురవి,మార్చి10,ప్రభాతవార్త:*

మండలకేంద్రంలోని శివాలయంలో పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణాన్ని సోమవారం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు గణపతి పూజ, పుణ్యాహావచనం, రక్షాబంధనం, యజ్ఞోపవితం, బాషికధారణ, పాదప్రక్షాళన, కన్యాదానం, మాంగల్యపూజ, తలంబ్రాలు, బ్రహ్మముడి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, వంశం పారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్కుమార్, రమేష్, శ్రీనివాసులు, విజయ్, అభిలాష్, పుణ్యమూర్తి, తేజశర్మ, విజయ్, వేదపండితులు బాలకృష్ణ, శ్రీకాంత్, సిబ్బంది జగన్, జితేందర్, సమ్మయ్య, రవి, ఆలయ ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్గౌడ్, చిన్నం గణేష్, బిక్షపతి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో ఇసుక వేలం పాట

ప్రభాతవార్త నరసింహుల పేట.



తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం 15 ట్రిప్పులు ఇసుకకు వేలంపాట నిర్వహించగా మండల కేంద్రంలో చెందిన జిలకర రమేష్ 15 ట్రిప్పులకు 85 వేల రూపాయల పాట ద్వారా ఇసుకను దక్కించుకున్నారు ఆర్ఐ అఖిల్ సిబ్బంది మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గోడ పోస్టల్ ఆవిష్కరణ

ప్రభాతవార్త నరసింహుల పేట



మండలంలోని పడమటి గూడెం గ్రామంలో సోమవారం విప్లవ మేధావి ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవి 9వ వర్ధంతి సభ గోడ పోస్టల్ ఆవిష్కరించి ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఎస్ డి ఎల్ సి కార్యదర్శి చిర్ర యాకయ్య మాట్లాడుతూ ఈనెల తొమ్మిదిన ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించే వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏక సాయిలు శీను రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్యాడ్స్ పెన్నుల పంపిణీ

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 10




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 50 మంది పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు మరియు చిన్న ముప్పారం 12 మంది కోమటిపల్లి ఉన్నత పాఠశాలలో 18 మంది పదవ తరగతి విద్యార్థులకు వేం చారిటబుల్ ట్రస్ట్ మరియు తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం సహకారంతో సంయుక్తంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెళ్ళి సతీష్ చేతుల మీదుగా సోమవారం విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు జే రూపారాణి, జ్యోతి,ఎ ఏం సి డైరెక్టర్ కొట్టం రాము, చిన్నాల కట్టయ్య, రావుల మల్లేశం, కదిర జగన్, కాలేరు శివాజీ, కామినేని సురేష్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## అంగడి వేలంపాట రూ. 16లక్షల 55

ప్రభాతవార్త నరసింహుల పేట



నర్సింహులపేట మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే వారసంత సోమవారం వేలంపాట నిర్వహించగా కౌసల్య దేవి పల్లి గ్రామానికి చెందిన కొత్త వెంకటయ్య 16 లక్షల 55 వేల తో వేలంపాట ద్వారా సాధించుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిన్నరి యాకయ్య పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు కారోబార్ రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 10



మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ ఆవరణలో మహిళల విద్య కోసం తన జీవితాంతం పోరాడిన వీరనారి సావిత్రిబాయి పూలే వర్ధంతిని సోమవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గుజ్జునూరి బాబురావు, జాటోత్ హరిచంద్,పప్పుల వెంకన్న, గుండ్రపల్లి దేవేందర్, బుర్ర రజనీకాంత్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పారం ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ బహుకరణ

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 10



మండలంలోని చిన్నముప్పారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విద్యార్థుల ప్రయోజనాల కోసం కామినేని శ్రీకాంత్ మమత దంపతులు సుమారు 50 వేల రూపాయల విలువగల ఫర్నిచర్ ను సోమవారం పాఠశాలలో అందజేశారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న గ్రామీణ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి వారిలో విద్యా అభివృద్ధిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బహూకరణ చేసినట్లు దాతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపీ కృషితో మండలానికి ఎస్సారెస్పీ జలాలు

### ఆనందం వ్యక్తం చేస్తున్న మండల రైతులు

నెల్లికుదురు, మార్చి 10

ఇటీవలే మండలంలోని పార్వతమ్మ గూడెంలో బ్లాక్, కాంగ్రెస్ అధ్యక్షులు యెదల్లాయాదవ రెడ్డి స్వగృహంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రైతుల పంట పొలాలు ఎండిపోతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎంపీ వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవడంతో పాటు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి విన్నవించి ఎస్సారెస్పీ జలాలను మండలానికి అందించే విధంగా కృషి చేశారు. తన కృషి ఫలితంగా ఆదివారం నుంచి మండలంలోని వివిధ గ్రామాలకు నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కృషి చేసినందుకు ఎంపీ బలరాం నాయక్ తో పాటు మండల నేతలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# తొర్రూరు వార్త

## విద్యుత్ సిబ్బందికి హెల్మెంట్ల పంపిణీ : విద్యుత్ డిఈ

నెల్లికుదురు,మార్చి 10, ప్రభాతవార్త



విద్యుత్‌తో సంబవించే ప్రమాధాలను నివారించేందుకు విద్యుత్ సిబ్బందికి ప్రత్యేకమైన విద్యుత్‌నుండి రక్షించే (సెప్టీ) హెల్మెంట్లను పంపిణీ చేసినట్లు విద్యుత్ డిఈ మధుసూదన్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ పంక్షన్‌హాల్‌లో విద్యుత్ సిబ్బందితోపాటు రైతులకు విద్యుత్ సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక సమావేశాన్ని స్దానిక ఏఈ సిందు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యుత్ డిఈ మాట్లాడుతూ...రైతులకు వ్యవసాయ బావుల వద్ద ఏదైనా సమస్య తలెత్తితే తక్షణమే సంబందిత విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, ఎట్టి పరిస్దితిలోను విద్యుత్ మరమత్తులు మాకు వచ్చులే అన్నట్లు రైతులు చేసుకొవద్దని, ప్రమాధాలను కొని తెచ్చుకొవద్దన్నారు. రైతులకోసం ఎల్లవేళల విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారని, వారి ద్వారనే విద్యుత్ మరమత్తులు చేపట్టుకోవాలని ఈ విషయాన్ని రైతులు గమనించాలని, నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడిఇ చలపతిరావు, లైన్‌మెన్ మంగిలాల్, కనకచారీ, ఎఎల్‌ఎంలు ప్రవీణ్, ముస్తాఫ, హరీష్‌లతోపాటు అన్‌మాన్ వర్కర్లు మద్ది వెంకన్న, ఏ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రభాతవార్త నరసింహుల పేట



అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అభినందన తెలియజేశారు గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి హయంలో ప్రభుత్వ పాఠశాల బలపేతం కోసం ఎన్నో పాఠశాలలు నిర్మాణం చేపట్టారని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో విద్యను బలోపేతం కోసం విద్యకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్ అలవాల శ్రీనివాస్ గుండాల బిక్షం సోమిరెడ్డి రామకృష్ణ చిర్ర సతీష్ ఏకే ఖాన్ రేఖ అనిల్ యాకన్న మధు నరేష్ ప్రవీణ్ రాజు రామ్ రెడ్డి వెంకన్న పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణ పనులు తొలిగించాలి

*గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త*

గూడూరులోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల ప్రభుత్వ భూమిలో గిరిజన చట్టాలకు విరుద్ధంగా చేపడుతున్న కట్టడాలను తొలిగించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావులు డిమాండ్ చేసారు. గూడూరులో సోమవారం జరిగిన తుడుందెబ్బ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నిర్మాణాలపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వారం రోజుల్లో ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టని క్రమంలో తామే తుడుందెబ్బ ఆధ్వర్యంలో తామే తొలిగిస్తామని అన్నారు. ఎజెన్సీ అక్రమ కట్టడాల పట్ల అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల జెఎసి జిల్లా కన్వీనర్ కొట్టెం ముఖర్జీ, మంగయ్య, సునిల్, మల్లేష్, వజ్రయ్య, నాగేష్, లచ్చయ్య, వెంకన్న, సురేందర్ పాల్గొన్నారు.

## అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాల అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలి

*పర్వతగిరి, మార్చి 10, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌కి తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాలు మాయం చేసిన



నింధితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశాదరదేవికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కో కన్వీనర్ మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గాలో సుమారు 60లక్షల విలువ గల తలనీలాలు ఎలాంటి అనుమతులు లేకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ వాటిని విక్రయించిన వారిని చట్టరిత్యా చర్యలు తీసుకొని శిక్షించాలని అన్నారు. అవినీతి జరిగిన సొమ్మును తిరిగి ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని అన్నారు. దర్గాలో మౌళిక వసతులు కల్పించి అవినీతి అక్రమాలకు తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుండె సురేష్, తాటికాయల ఎల్లయ్య, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

*పర్వతగిరి, మార్చి 10, ప్రభాతవార్త*

వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన కల్లెడ గ్రామంలో చోటుచేసుకుంది. కల్లెడ గ్రామానికి చెందిన దుగ్యాల వసంతరావు తన టు వీలర్‌పై పర్వతగిరి వైపు వస్తుండగా పోలకమ్మ చెరువు వద్ద వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు చెరువుకి గల రైలింగ్‌కి గుద్దుకొని కిందపడగా తలకి బలమైన గాయమై చెరువులో పడిపోయి మృతి చెందినాడు. మృతుడి కూతురు జూలపల్లి శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు రిజిస్టర్ చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టారు

## బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి నిధులు పెంచాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రబడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి కేటాయించే నిధులు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గత బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి 9300 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారని, ఇది మొత్తం బడ్జెట్‌లో మూడు శాతంకంటే



తక్కువ కాబట్టి కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చిన మేరకు బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల రూపాయలను కేటాయించాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఆ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి 47,456 కోట్ల రూపాయలను కేటాయించారు. బడ్జెట్‌లో బీసీ కార్పొరేషన్‌కి ఎంబీసీ కార్పొరేషన్‌కి గత ప్రభుత్వం నిధుల కేటాయింపు తగ్గించిన నేపథ్యంలో కార్పొరేషన్‌ల బలోపేతానికి బడ్జెట్‌లో నిధులు పెంచడమే కాకుండా కొత్తగా సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అభిప్రాయబడినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో శాసనసభ సాక్షిగా బిసి సబ్ ప్లాన్ ప్రకటించింది కానీ రాష్ట్ర విభజన వలన ఆ హామీని అమలు చేయలేకపోయింది కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ మేరకు బీసీ సబ్ ప్లాన్ ప్రకటించి బడ్జెట్ లో నిధులు కేటాయించాలి. గత కొంతకాలంగా బడ్జెట్ లో ప్రభుత్వాలు బీసీల సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయిస్తూ ఆ కేటాయించిన నిధులను కూడా పూర్తిగా ఖర్చు చేయటం లేదనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తున్నామని తెలియజేశారు.

## మహిళ స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయిపూలే

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :*

"స్ఫూర్తి ప్రధాత మహిళా సావిత్రి భాయి ఫులే" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ బిసిసెల్ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ అధ్వర్యంలో విశ్వవిద్యాలయ దూరవిద్య ప్రాంగణం లోసావిత్రి బాయి ఫులే 128వ వర్ధంతి" సందర్భంగా ఫులే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతికూల పరిస్థితులు ఎదిరించి, ఆనాటి నమ్మకలకు వ్యతిరేఖంగా మహిళా చైతన్యం గావించారు. నేటి యువత సావిత్రి భాయిఫులేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి. సురేష్‌లాల్, డాక్టర్ కే.అయిలయ్య, విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం.ఎర్రగట్టు స్వామి తో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి!

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :*

సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 128వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల అభివృద్ధికి ముఖ్యంగా స్త్రీల విద్యకోసం తన జీవితాన్ని త్యాగం చేశారని, మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని ఆలోచనతో సావిత్రిబాయి పూలే సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా ఎదిరించి ధైర్యంగా ముందుకు పోయిన ధీరసాలి సావిత్రిబాయి పూలే అని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలు ధైర్యంగా ముందుకు సాగుతున్నారు అంటే అది సావిత్రిబాయి పూలే సూచించిన మార్గమేనని ఆమె పేర్కొన్నారు. నేటి యువతరం సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపల్ జ్యోతి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ కర్ణాకర్, డాక్టర్ శేషు, డాక్టర్ స్వామి, డాక్టర్ నహీదా పర్వీన్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ మాధవి, డాక్టర్. భవిత, నరసయ్య, డాక్టర్ లక్ష్మీనారాయణ, వెంకట్, డాక్టర్ జోష్నా డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కళ్యాణి బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## కమ్యూనిటీ హాల్ కొరకు ఆర్థికసాయం

*గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త*

హోంగార్డుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్మించతలపెట్టిన కమ్యూనిటి హాల్ నిర్మాణం కొరకు కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి



వాంకుడోతు కొమ్మాలు తనవంతు సాయమందించారు. హోంగార్డ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జన్ను జంపయ్య ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు సోమవారం కొమ్మాలును కలవగా ఆయన తనవంతు సాయంగా రూ.15వేలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డితో పాటు రసూల్, యాకయ్య, స్వామి, పలువురు హోంగార్డులు పాల్గొన్నారు.

## సీతానాగారం ఎంపిఎస్‌లో స్వయంపాలన

*గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలనదినోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య



జరుపుకున్నారు. పాఠశాలలో పెద్ద తరగతులకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయుల అవతారమెత్తి తరగతి గదుల్లో భోధించారు. తమ తోటి విద్యార్థులను ఆకట్టుకోవడంలో సఫలీకృతులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం పులి దేవందర్ విద్యార్థులను అభినందించి స్వయంపరిపాలన దినోత్సవ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గూడూరులో సావిత్రిభాయిపూలే వర్ధంతి

*గూడూరు, మార్చి 10, ప్రభాతవార్త*

భారతీయ సంఘ సంస్కర్త సావిత్రిభాయిపూలే 128వ వర్ధంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిమ్నజాతి వర్గాల అభ్యున్నతికి సావిత్రిభాయిపూలే చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. మహిళల సకల హక్కుల కొరకు పోరాటాన్ని సామాజికభాధ్యతగా తీసుకొని పోరాడిన ధీశాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యయనవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, అధ్యయనవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చుంచ బాలయ్య పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

**ఈ నెలాఖరు వరకే 25 శాతం రాయితీతో గడువు**

**వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారాదా, పి. ప్రావీణ్య**

*హన్మకొండ బ్యూరో, 10 మార్చి ప్రభాతవార్త:*

ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలనివరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారాదా, పి. ప్రావీణ్య లు అన్నారు. సోమవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో వారు జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్ఆర్ఎస్ కు వచ్చిన



దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించు కొనేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయితీతో ఈ నెలాఖరు (మార్చి 31) వరకే ప్రభుత్వం గడువు కల్పించిందని అన్నారు. గడువు పొడగింపు ఉండదని, కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, బైటర్ లు, బిలరు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం,అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెల్లించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు ఆక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్. ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు, కమిషనర్ నివృతి చేశారు. ఈ సమావేశంలో కుడా పిఒ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్,జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి, సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు, టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లు, సర్వేయర్లు తదితరులుపాల్గొన్నారు.

# మార్కెట్‌లో మందు సీసాలు

**-మార్కెట్ చైర్మన్ పర్యవేక్షణ లోపం**

**-ఇబ్బందులు పడుతున్న రైతులు**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి10,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో మందుసీసాలు కలకలం రేపాయి. రైతులు రేయింబవళ్లు కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకొచ్చి మార్కెట్‌లో కొద్దిసేపు ప్రశాంతంగా ఉందామంటే మార్కెట్‌లో మందు సీసాలు, బీర్ బాటిళ్ల దర్శనమిస్తున్నాయి. మార్కెట్‌లో పనిచేసే సెక్యూరిటీ గార్డులు అసలు



ఉన్నారా లేరా అని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెక్యూరిటీ గార్డులు సరిగా విధులు నిర్వహించి ఉంటే మందుబాటిళ్ల మార్కెట్‌లోకి ఎలా వస్తాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లో రాత్రి సమయంలో రైతులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చూడాల్సిన సిబ్బంది ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే ఎలా చూస్తున్నారని వారికి కూడా ఇందులో భాగస్వామ్యం ఉందా అని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా మార్కెట్‌లోకి కుక్కలు, పందులు వచ్చి రైతుల సరకులను ఆగం చేస్తున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.

మార్కెట్ చైర్మన్ పర్యవేక్షణ లోపం వల్లనే మార్కెట్‌లో ఇలాంటి కర్యాకలాపాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మార్కెట్‌పై దృష్టిపెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బయ్యారం పీహెచ్‌సీలో వైద్యుల నిర్లక్ష్యం

*బయ్యారం,మార్చి10,ప్రభాతవార్త:*

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల్లో ఉండి వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు నిర్లక్ష్యం చేస్తూ సమయపాలన పాటించకుండా వ్యవహరిస్తున్నారని సోమవారం విధులకు రాకపోవడంతో వైద్యం అందని ద్రాక్షలాగా మారిందని రోగులు ఆరోపిస్తున్నారు. మండలానికి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోడల్ హాస్పిటల్‌గా 2016-17లో ప్రీతీమీనా బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అప్పటి డియంహెచ్‌వో 18లక్షల నిధులు కేటాయించి 15పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశారు. ఆసుపత్రిలో ఆధునిక పరికరాలు ఉన్నా వైద్యుల నిర్లక్ష్యంతో వైద్య సేవలు అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో వైద్యులకు నివాస





గృహాలు ఉన్నా వాటిలో వైద్యుడు లేక ఇంటి నుండి మొక్కుబడిగా విధులకు వస్తూ కాలక్షేపం చేస్తున్నట్లు సమాచారం. ఆరోగ్య కేంద్రానికి రోజు వందల సంఖ్యలో రోగులు వస్తూ వైద్యుల కోసం గంటలకొద్ది వేచిచూడాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపంతో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న చర్యలు తీసుకోకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా చెలమణి అవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యకేంద్రంలో 24గంటలు వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందించేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఇట్టి విషయంపై మహబూబాబాద్ జిల్లా డిప్యూటి డియంహెచ్‌వో ప్రమీలను వివరణ కోరగా వారు స్పందించలేదు.



ఖాళీగా ఉన్న డాక్టర్ కుర్చీ

## జిల్లాకు అరుదైన గౌరవం

**రాణి రుద్రమదేవి జాతీయ అవార్డు ఎంపికైన ఆక్స్ఫర్డ్ చైర్మన్**

**వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అందుకున్న అవార్డు, ప్రశంస పత్రాలు**

*ప్రభాతవార్త భూపాలపల్లి:*



భూపాలపల్లి జిల్లాకు అరుదైన గౌరవం లభించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో రాణిస్తున్న 30 మంది మహిళామణులను రాణి రుద్రమదేవి జాతీయ అవార్డును ప్రకటించారు. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా నుంచి ఏకైకంగా ఆక్స్ఫర్డ్ పాఠశాల చైర్మన్ సంగీతకరణ్ రాణి రుద్రమదేవి అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం వరంగల్ నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల దేవి చేతుల మీదుగా సంగీత కరణ్ అవార్డు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. 2013లో ఆక్స్ఫర్డ్ పాఠశాలను స్థాపించి భూపాలపల్లి పరిసర ప్రాంతాల పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అందిస్తున్నారు. వీటితోపాటు క్రీడారంగంలో సైతం విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలో మానసికొల్లాసాన్ని నింపుతున్నందుకుగాను ఈ అవార్డును ఇస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. కాగా ఈ అవార్డు రావడం పట్ల వివిధ పాఠశాలల చైర్మన్లు అధ్యాపక బృందావనం హర్షం వ్యక్తం చేయగా ఆక్స్ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ కరుణాకర్ సార్ మరియు డైరెక్టర్ శ్రీనివాస్ గారు, అధ్యాపక బృందం ఆక్స్ఫర్డ్ అధ్యాపకుల అవార్డు గ్రహీత సంగీత కరణ్ లను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,మార్చి10,ప్రభాతవార్త:*



ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వారు ప్రజల నుండి ధరఖాస్తులను జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో, కె.వీరబ్రహ్మాచారితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబందిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దిశా నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిలో వ్యవసాయ శాఖ 3, డిపిఒ 3, డిఆర్‌డిఒ 4, ఎస్టి వెల్ఫేర్3, ఎంపిడివో బయ్యారం5, దోర్నకల్ 3, మహబూబాబాద్ 3, తహశీల్దారు కేసముద్రం4, మహబూబాబాద్ 3 ఆయా విభాగాలకు చెందిన మొత్తం 84ధరఖాస్తులు రాగా పరిష్కార నిమిత్తం ఆయా శాఖలకు అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు నర్సింహస్వామి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, డిఈఓ రవీందర్‌రెడ్డి, నర్సింహామూర్తి, సురేష్, హరిప్రసాద్, కృష్ణవేణి, ధనమ్మ, దేశిరాం, సత్యనారాయణ, శ్రీనివాస్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళ

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి10,ప్రభాతవార్త:*

జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 12న జాబ్‌మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి టి.రజిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైయస్‌కె ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రంగారెడ్డి, హైద్రాబాద్ నందు ఖాళీలను నింపుటకు అర్హత కలిగిన నిరుద్యోగ స్త్రీలను మాత్రమే తీసుకోవడం జరుగుతుందన్నారు. 18నుండి 28వయసు కలిగిన పది, ఇంటర్, డిగ్రి(పాస్/ఫెయిల్) విద్యార్హతతో ఆసక్తిగల స్త్రీలు ఈ నెల 12న జిల్లా ఉపాధికల్పనాధికారి కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ధరఖాస్తు చేసుకోవాలని, జాబ్‌మేళాకు హాజరయ్యేవారు విద్యార్హతల సర్టిఫికెట్లు,న రెజ్యూమ్‌తో హాజరుకావాలని పెర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్:7093514418నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఉపాధ్యాయులు ఇంగ్లీషులో మెలకువలు నేర్చుకోవాలి

### సెక్టోరల్ అధికారిఅర్షం రాజు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

ఒకటి నుంచి ఐదవ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీషు భాషలో మాట్లాడుటకు మరియు ఇంగ్లీష్ లో మెలకువలను నేర్పించుటకు గాను దిశా ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లా విద్యాశాఖాధికారి పాణిని ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్ లో మండలానికి ఆరు చొప్పున 54 పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధించే



ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి అర్శం రాజు మాట్లాడుతూ.. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, దిశ ఫౌండేషన్ వారు అందచేసే మెటీరియల్ సహకారంతో వీడియో లెస్సన్స్ ద్వారా బోధన చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలోనే ప్రతి పాఠశాలకు వీడియో పాఠాల మెమరీ కార్డ్, వర్క్ బుక్ లు, ఫ్లాష్ కార్డ్ లు మరియు ఇతర బోదనోపకరణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో 54 పాఠశాలలు ఎన్నుకొని ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ఇచ్చి ఈ కార్యక్రమాన్ని అమలు పరచడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా 80 రోజుల్లోనే విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నారని వీడియో పాఠాల పట్ల పిల్లలు ఉత్సాహం చూపిస్తున్నందున జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మరో 54 పాఠశాలలను ఎంపిక చేసి ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశా ఫౌండేషన్ ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, ముబీన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీ వైపే అన్ని వర్గాల ప్రజలు!!

### పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్

పరకాల మార్చి 10 (ప్రభాత వార్త )

తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగిన అన్ని వర్గాల ప్రజలు తమ వైపు మొగ్గుచూపుతున్నారని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో సి. అంజిరెడ్డి, మల్క కొమరయ్యల విజయం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం ఏ ఎన్నికలు జరిగినా అన్ని వర్గాల ప్రజలు తమ వైపు మొగ్గుచూపుతున్నారని, రాష్ట్రంలో భాజపా ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగించడానికి ఈ విజయమే నిదర్శనమన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలతో బురద చల్లే ప్రయత్నం చేసినా ప్రజలు తమవైపే నిలబడ్డారన్నారు. చట్ట సభలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాఠాలే కాదు గుణపాఠం కూడా నేర్పుతారని ఈ ఎన్నికలు నిరూపించాయని అన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు అంజిరెడ్డి, కొమరయ్యలు చట్ట సభల్లో వాళ్ళ కంఠాన్ని వినిపిస్తారని తెలిపారు. ఈ ప్రభుత్వం పై అన్ని వర్గాల ఆశలు సన్నగిల్లాయని అన్నారు. రాబోవు ఎన్నికల్లో కూడా ప్రజలు బీజేపీ కి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

భీమదేవరపల్లి మార్చి 10 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన దీక్షలు చేపట్టారు. సోమవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇంచార్జ




మాట్ల వెంకటస్వామి అధ్యక్షతను మండల అధ్యక్షులు కడారి ప్రభాస్ ఆధ్వర్యంలో జేఏసీ చైర్మన్ డ్యాగాల సారయ్య నిరసన దీక్షలు ప్రారంభించారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు గ్రూప్ సంబంధిత ఉద్యోగ ఫలితాలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేపట్టామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. నిరసన దీక్షలు మద్దతుగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్ తెలంగాణ అంబేత్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల ప్రకాష్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణిగుంట బిక్షపతి మండల మహిళా అధ్యక్షురాలు వేల్పుల పాపక్క ఐలపాక స్వామి తాడూరు చిరంజీవి అత్యధి లింగయ్య తూముల స్వామి గడిపే అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాధికారత తోనే మహిళా సాధికారిక

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 10 ప్రభాతవార్త :

ఆర్థిక సాధికారత తోనే మహిళా సాధికారత" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ మహిళా అధ్యయన కేంద్రం, కాకతీయ యూనివర్సిటీ మహిళా అధ్యాపకుల సంఘం సంయక్త నిర్వహణలో, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ బి. దీపాజ్యోతి అధ్యక్షతన, విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో ఉదయం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం -2025" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాకతీయ విశ్వవిద్యాలయం మహిళా ఉద్యమాలకు ప్రధాన కేంద్రం అన్నారు. చరిత్రలో ఎంతోమంది ఆదర్శ మహిళలు పాలన, నిర్వహణ లో తమ వంతు ముద్ర వేశారన్నారు. విశ్రాంత అర్థశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య టి. జ్యోతిరాణి మాట్లాడుతూ ఉన్నత, ఉత్తమ భారతదేశ నిర్మాణం కావాలంటే, యువత చెడు దారిలో పోకుండా చూడవలసిన బాధ్యత అధ్యాపకులపై ఉంది, వ్యవస్తీకృత సమస్యలకు, వయక్తిక పరిష్కారం సాధ్యంకాదని, సమ్మిలిత దీశగా ఆర్థిక అభివృద్ధి జరగాలని, కనిపించేది అంత నిజం కాదని, ఆర్థిక అసమానతలు అన్నింటికీ కారణమని, మహిళలకు గౌరవప్రదమైన ఉపాధి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ సుకుమారి, అనితా రెడ్డి పాల్గొన్నారు, ఆచార్య సి. జే. శ్రీలత స్వాగతం పలుకగా, డాక్టర్ ఎస్. సుజాత వందన సమర్పణ గావించారు, ఇటీవల కాలం లో వివిధ అధికార, అకాడమిక్ బాధ్యతలు చేపట్టిన మహిళా అధ్యాపకులను శాలువాతో సన్మానించారు.



## సియం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి10 ప్రభాతవార్త :

ఈ నెల16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఘన్‌పూర్ డివిజినల్ పోలీస్ అధికారులతో కలిసి పాలకుర్తి రోడ్డులోని శివునిపల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ సంబంధించి పోలీస్‌పార్కింగ్ స్థలాలు, హెలిప్యాడ్, పరిశీలించడంతో పాటు సి.యంకు కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్ పై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో సమీక్షా జరిపారు.



## ప్రజలకు ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, మార్చి10 ప్రభాతవార్త :

ప్రజలకు ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదను కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌పై మండలస్థాయిలో సమావేశాలు




నిర్వహించి, ఈనెల 31వరకే రాయితీ వర్తిస్తుందని, ప్రతీదరఖాస్తుదారుడికి ఫోన్‌చేసి రాయితీని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి నివారణకు నీటి వనరులపై క్షుణ్ణంగా సమీక్షించి, నీటి వనరుల మరమ్మతులు పూర్తిచేయాలని, అలాగే తాగునీటి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని తెలిపారు.12మండలాల్లోని ఎంపిక చేసిన మోడల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తగుచర్యలు చేపట్టాలని, వీటి నిర్మాణంపై మండలప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.అలాగే పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఐడీఓసీ పరిసరాలను, అన్నిశాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జలుబు, దగ్గు, జ్వరం వంటివి విజృంభించకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని, ఫ్లోర్ వారీగా కమిటీలను నియమించామని, అందుకు అనుగుణంగా శుభ్రతా చర్యలు చేపట్టాలని, జిల్లా, మండలస్థాయి కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని సూచించారు.అదే విధంగా అన్ని శాఖల కార్యాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ఖచ్చితంగా వేయాలని, ప్రతి రోజూ సమయపాలన పాటించాలన్నారు. ఎవరైనా ఈ నియమాలను అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, జనగామ ఆర్డీఓ గోపీరాం, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ పాపయ్య, డీపీవో స్వరూప, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావు నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 18న మందకృష్ణ సన్మాన సభను విజయవంతం చేయాలి

రఘునాథపల్లి, మార్చి10 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలకేంద్రంలోని స్థానిక ఏఎస్ఆర్ గార్డెన్‌లో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ మాజీ ప్రజా ప్రతినిధుల నాయకుల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ 30సంవత్సరాలుగా మాదిగలకే కాకుండా ఈ సమాజానికి ఎమ్మార్పీఎస్ ద్వారా సేవ చేస్తున్నటువంటి మందకృష్ణ మాదిగ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డులను ప్రకటించడం యావత్ మాదిగ జాతికి గర్వకారణమన్నారు. అదేవిధంగా మందకృష్ణ మాదిగ ఈనెల 18న స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రానికి విచ్చేయుచున్న సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల మాదిగలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని మందకృష్ణ మాదిగ సన్మాన సభను రాజకీయాలకతీతంగా విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం విజయవంతం కొరకు అన్నిరాజకీయ పార్టీల మాదిగ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామ ప్రజలను అధిక సంఖ్యలో సమీకరించి సన్మాన సభను విజయవంతం చేయవలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళిత నాయకులు బొడ్డు ప్రభుదాస్, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, రఘునాథపల్లి మండలంలోని మాదిగ మాజీ ప్రజా ప్రతినిధులు తూడి ఐలయ్య, తోకల విజయ విజయ్, తిప్పారపు రవీందర్, జేరిపోతుల మహేందర్, ముసిపట్ల విజయ్, జీడి కంటే రాజ్ కుమార్, ఇల్లందుల రవి, షాడ మహేందర్, ముక్క పరశురాములు, బద్దుల నాగయ్య, గంపల రాములు, సింగపురం రవి, తూడి యాదగిరి, కొలిపాక సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ దరఖాస్తులపై అలసత్వం తగదు

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా వివిధ సమస్యలతో వచ్చే ప్రజల



నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.ఈసందర్భంగా73అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజాసమస్యల పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ ఆర్డీవో గోపీరాం, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అభివృద్దే.... దేశ అభివృద్ధి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

మహిళలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని ములుగు ఫారెస్ట్ ఆఫీసర్ మాధవి శీతల్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా అభ్యుదయం మాత్రమే సమాజానికి పురోగతి కలిగిస్తుందని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో కృషి చేస్తున్నారని, వారికి సమాన అవకాశాలు ఉన్నాయని అన్నారు. కళాశాల రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సహాయ, సహకారాలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏఎస్ఐ కమల, డాక్టర్ కె. మధులత, మహిళా అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా నవగ్రహ, నాగదేవత 11వ వార్షికోత్సవ వేడుకలు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ రామకృష్ణ పరమహంస దేవాలయం నందు నవగ్రహ విగ్రహ, నాగ దేవత ప్రతిష్టాపన 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గూడూరు గ్రామంలోని శ్రీ రామకృష్ణ పరమహంస దేవాలయం నందు గత 11 సంవత్సరాల క్రితం నవగ్రహ, నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టారు. కాగా సోమవారం నవగ్రహ, నాగదేవత 11వ వార్షికోత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ, పుణ్యాఃహవచనం, దీక్షాధారణ, అంకురారోహణం, యోగశాల ప్రవేశం, నవగ్రహ వాస్తు, యోగిని, క్షేత్రపాలక సర్వతోభద్ర మండపారాధనలు, మూల మంత్ర హోమాలు, జలాధివాసం హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవతా మూర్తుల ఆశీస్సులు పొందారు. అనంతరం దేవాలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువులు, శిష్యులు, లక్ష్మిదేవి, రామదాసు, నరేందర్ దాసు, కృష్ణ దాసు, శివదాసు, పాల్గొన్నారు

# రైతన్నల క "న్నీటి" గోస..!

## - పంటలను బతికించేందుకు రైతన్న నానాతిప్పలు

## - పశువులకు మేతగా మారుతున్న వైనం

## - ఆదుకోవాలని అన్నదాతల ఆవేదన

*బచ్చన్నపేట, మార్చి10 ప్రభాతవార్త :*

కంటికి రెప్పల కాపాడుకుంటున్న పంట రైతన్నకు కన్నీటి గోస మిగిలింది. వ్యవసాయం నమ్ముకుని జీవిస్తున్న రైతులకు పడిన కష్టం నష్టంగా మారేలా ఉంది. పచ్చని పొలాల్లో భూమికి పచ్చని పందిరి వేసినట్లు ఉండే వరిపంటలు భూగర్భజలాలు అడుగంటుతుండటం ఎండిపోయిన పైర్లన్నీ ఎర్రగా పసుపుపచ్చగా మారుతున్నాయి.





వ్యవసాయానికి మూలాధారమైన నీరులేక సాగు చేసిన రైతులకు కన్నీరు మిగులుతోంది. చేసిన కష్టంతో పాటు పెట్టిన పెట్టుబడి కూడా వృథాగా మారుతోంది. కొన్ని చోట్ల సాగు నీరు అందక ఎండుతున్న పొలాలను కాపాడుకునేందుకు కొందరు రైతులు నానా ఇబ్బందులు పడుతు నీటిని అందిస్తున్నారు. అలా చేసినా పూర్తి స్థాయిలో నీరందక పొలాలు ఎండిపోతున్నాయి. పంట చేతికందక పోవడంతో రైతులు వరికంకులను కోసి పశువులకు వేస్తున్నారు.పలుచోట్ల పంటలపై ఆశలు వదులుకొని గొర్లకు, గేదెలకు మేపుతున్నారు. నాటు వేసి వరిపైర్లు పెరిగే కొద్దీ రోజురోజుకు నీటిని అందించే మోటార్లు నీటి ధార తగ్గుతూ వస్తుండటంతో రైతుల్లో ఆందోళన మొదలైనది. వరికంకులు దాదాపుగా ధాన్యం గింజలుగా మారే సమయంలో నీరందక పంటలు ఎండిపోతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో వరి చేన్లు నీరందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. నీరంద కపోవడంతో ఎండిన పంటను చూసి పలువురు కన్నీరు పెడుతున్నారు. పంటను వదులుకోలేక పలు గ్రామాలకు చెందిన రైతలు పంటలకు నీటిని కొనుగోలు చేసి ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నారు. కానీ అది సరిపోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. చిన్న, సన్నకారు రైతులు నీరందించలేక ఆశలు వదులుకున్నారు. మరి కొందరు రైతులు సాగు చేసిన పంటలో కనీసం 60శాతం పంటనైనా కాపాడుకోవాలని తాపత్రయపడుతున్నారు. దీంతో పచ్చని పొలాలకు నీరందక ఎండి వరికంకులు ఎర్రగామారి ఎండిపోతున్నాయి.

# పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సీపీ

*రఘునాథపల్లి, మార్చి10 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం సదర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలతో పాటు, రికార్డ్ గదులను పరిశీలించి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల సమాచారం, స్టేషన్‌విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ మొక్కల పెంపకం పై సీపీ అధికారులను అభినందించారు. సీపీ వెంట డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ భీంశర్మ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నరేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఎండిన పంటలు

## - పంటలను పరిశీలించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి

*బచ్చన్నపేట, మార్చి10 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వలన చేతికొచ్చిన వరి పంటలు ఇప్పటికే 40శాతం పంట పొలాలు ఎండిపోయాయని ఎండిపోయిన ప్రతిఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 16వ తేదీన స్టేషన్ఘన్పూర్ కు వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు ముందే జిల్లాలో ఉన్న చెరువుల కుంటలను నింపి రైతుల పంట పొలాలను ఆదుకోవాలని సిపిఎం



తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలో ఎండిపోయిన వరి పంటల పరిశీలన సందర్భంగా పర్యటనకు బచ్చన్నపేటకు వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సిపిఎం నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ద్వారా బచ్చన్నపేట మండలం చిన్న రామచర్ల గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను సిపిఎం పార్టీ బృందం సందర్శించి పరిశీలించారు. అనంతరం పత్రిక విలేకరులతో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం రైతులు వేసిన వరి పంట బోరుబావులలో నీరు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు వేసిన వరి పంట పూర్తిగా ఎండిపోయి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గత రెండు మూడు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా పడకపోవడం మూలంగా చెరువులు కుంటలు నీరు లేక బోరుబావులలో నీరు అడుగంటిపోయి పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వ అధికారులకు ముందు చూపు లేక రైతుల పంటలు ఎండుపోతున్నాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఈనెల 16న స్టేషన్‌ఘనపురం పర్యటన లోపే ఎండిన పంటలను ప్రభుత్వఅధికారులు ఎనమరేషన్ చేసి దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు కుంటలు నింపి మిగిలిన వరి పంటలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్ మండల ఇంచార్జి సుంచు విజేందర్ బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో వైద్య శిబిరం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో డిప్యూటి డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు డ్రైడే మీద టిబి నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళికలో టిబి మీద అవగాహన కల్పించారు. దివ్యాంగులమని ఎవరు అధైర్య పడవద్దని, మనోధైర్యంతో అధికమించాలని, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని విద్యార్థులకు మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ మహోన్నత పటేల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్ నాయక్, సూపర్‌వైజర్ అరుణ, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, ఆరోగ్య శాఖ సిబ్బంది సరళ, రజిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

